
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 03, డిసెంబర్ 2025 | 16 పేజీలు




2వ పేజీలో..

## నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ

ప్రసూతి వార్డులో పురుషులు ఉండడంపై ఆగ్రహం

ఆస్పత్రిలో ఉన్న సీసీ కెమెరాలన్నీ పనిచేయాలని సూపరింటిండెంట్‌ను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




2 లో..

# నేటి నుంచి మూడో విడత నామినేషన్లు

- కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్లు
- నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు సిద్ధం
- రెండు విడతలు విజయవంతంగా పూర్తి
- నేడు రెండవ విడత నామినేషన్ల పరిశీలన
- సరిహద్దుల్లో నిఘా పెంచిన పోలీస్ శాఖ

## సూర్యాపేట జిల్లాలో 146, నల్లగొండ జిల్లాలో 269 గ్రామాల నామినేషన్ల స్వీకరణ

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట):** గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ మంగళవారం ముగిసింది. రెండవ రోజు కూడా భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద వివిధ పార్టీల అభ్యర్థులు బారులు తీరారు. సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలో 181 గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలకు 1628 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లను స్వీకరించారు. పోటాపోటీగా నామినేషన్లు వేశారు. నల్లగొండ జిల్లాలోని 10 మండలాల పరిధిలో 282 గ్రామపంచాయతీ సర్పంచుల స్థానాలకు, 2,418 వార్డుల స్థానాలకు నామినేషన్లను స్వీకరించారు. మంగళవారం ఎన్ని నామినేషన్లు దాఖలు చేశారు అనే విషయమై ఎన్నికల అధికారులు రాత్రి పొద్దుపోయేంతవరకు లెక్కిస్తున్నారు.

సాయంత్రం 5 గంటల వరకు కేంద్రాల్లోకి వెళ్లిన వారిని అక్కడే ఉంచి సమయం ముగిసిన తర్వాత కూడా నామినేషన్లను స్వీకరిస్తున్నారు. సమయంలోపే కేంద్రాల్లోకి వెళ్లడంతో అనుమతించారు. దీంతో ఎన్ని నామినేషన్లు దాఖలు చేశారు అనే లెక్క తేలడానికి అర్ధరాత్రి కావచ్చని అధికారులు అంటున్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కోదాడ నియోజకవర్గంలోని అనంతగిరి, గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా చిలుకూరు మండలం బేతవోలు, మునగాల మండలము ఆకుపాముల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించి సూచనలు ఇచ్చారు.

# నేడు ఖరారుకానున్న.. అభ్యర్థులు

- గుర్తులను కేటాయించనున్న ఎన్నికల అధికారులు
- హోరా హోరీగా సాగుతున్న ఎన్నికల ప్రచారం
- ఏకగ్రీవమైన కొన్ని గ్రామపంచాయతీ
- ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో నిమగ్నమైన అభ్యర్థులు

2 లో..

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల మలి విడత నామినేషన్ దశ మంగళవారం సాయంత్రంతో పూర్తయ్యింది. తొలి విడత ఎన్నికల్లో జరగనున్న నామినేషన్ల పరిశీలన, ప్రక్రియల తర్వాత చివరకు పోటీలో నిలిచిన అభ్యర్థుల సంఖ్య ఖరారైంది. ఎన్నికల అధికారులు అధికారికంగా జాబితాను విడుదల చేసారు. హోరాహోరీ ప్రచారంపార్టీల అభ్యర్థులు, స్వతంత్ర ప్రతినిధులు గ్రామాల చుట్టూ పాదయాత్రలు, కోలాహల ర్యాలీలు, ఇంటింటా పర్యటనలు చేస్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు






15వ పేజీలో..

# రాజపేట గురుకుల విద్యాలయంలో మితిమీరిన ర్యాగింగ్

**రాజాపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో జూనియర్లపై సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ మితిమీరి పోయింది. జూనియర్ విద్యార్థి విద్యాలయానికి వైస్ కెప్టెన్ గా కొనసాగడం జీర్ణించుకోలేని ఇంటర్ విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థి ముస్తాల కౌశిక్ వర్ధన్ పై 20 మంది ఇంటర్ విద్యార్థులు అర్ధరాత్రి సమయంలో దాడి చేసి గాయపరచి అడ్డు వచ్చిన మరో అయిదుగురిని కూడా కర్రలతో బ్యాట్లతో గాయపరిచిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

- జూనియర్ విద్యార్థిపై 20 మంది సీనియర్ల సామూహిక దాడి
- బాధిత విద్యార్థి కుటుంబ సభ్యులు బంధువుల ఆందోళన
- ఏడుగురు విద్యార్థులను సస్పెండ్ చేసిన ప్రిన్సిపల్
- అనుమతులు లేకున్నా విద్యార్థుల వద్ద సెల్ ఫోన్లు

## నేటి నుండి మూడవ విడత నామినేషన్లు

### (మొదటి పేజీ తరువాయి..)

అదేవిధంగా చిలుకూరు మండలం బేతవోలు, మునగాల మండలము ఆకుపాముల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించి సూచనలు ఇచ్చారు. నేడు మొదటి విడతలో నామినేషన్లు దాఖలు చేసిన వారు జానం మూడు గంటల లోపు ఉపసంహరించుకునే అవకాశం ఉంది. మధ్యాహ్నాం మూడు గంటల తర్వాత పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. రెండో విడతలో నామినేషన్లు దాఖలు చేసిన వారి నామినేషన్లు నేడు పరిశీలిస్తారు. డిసెంబర్ ఆరవ తేదీ మధ్యాహ్నాము మూడు గంటల లోపు రెండో విడతలో నామినేషన్లు వేసిన వారు ఉపసంహరించుకోవచ్చు. నేటి నుండి మూడవ విడత నామినేషన్లను స్వీకరించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సూర్యాపేట జిల్లాలోని ఏడు మండలాల పరిధిలో 146 గ్రామపంచాయతీ సర్పంచులకు 1318 వార్డు సభ్యుల స్థానాలకు నేడు నామినేషన్లను స్వీకరిస్తారు. మేళ్లచెరువు మండలంలో 16 గ్రామపంచాయతీలు 152 వార్డులు ఉన్నాయి. చింతలపాలెం మండలంలో 16 గ్రామ పంచాయతీలు, 148 వార్డులు ఉన్నాయి. గరిడేపల్లి మండలంలో 33 గ్రామపంచాయతీలు 300 వార్డులు ఉన్నాయి. నేరేడుచర్ల మండలంలో 19 గ్రామ పంచాయతీలు 168 వార్డులు ఉన్నాయి. పాలకవీడు మండలంలో 22 గ్రామపంచాయతీలు 186 వార్డులు ఉన్నాయి. హుజూర్నగర్ మండలంలో 11 గ్రామపంచాయతీలు 110 వార్డులు ఉన్నాయి. మఠంపల్లి మండలంలో 29 గ్రామపంచాయతీలు 254 వార్డులు ఉన్నాయి. వీటన్నింటికీ నేడు నామినేషన్లను స్వీకరిస్తారు నల్లగొండ జిల్లాలోని 9 మండలాల పరిధిలోని 269 గ్రామపంచాయతీలకు, 2,206 వార్డు సభ్యుల స్థానాలకు నేడు నామినేషన్లను స్వీకరిస్తారు. చందంపేట మండలంలోని 30 గ్రామ పంచాయతీలకు, 250 వార్డులకు, చింతపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీలకు 294 వార్డులకు, దేవరకొండ మండలంలోని 41 గ్రామపం చాయతీలకు 316 వార్డులకు, గుడిపల్లి మండలంలోని 12 గ్రామపంచాయతీలకు 104 వార్డులకు, డిండి మండలంలోని 39 గ్రామపం చాయతీలకు, 326 వార్డులకు, గుర్రంపోడు మండలంలోని 38 గ్రామపంచాయతీలకు 314 వార్డులకు, కొండమల్లేపల్లి మండలంలోని 27 గ్రామపంచాయతీలకు 216 వార్డులకు, నేరేడు కొమ్ము మండలంలోని 21 గ్రామపంచాయతీలకు 170 వార్డులకు, పెద్ద అడిచర్లపల్లి మండలంలోని 25 గ గ్రామపంచాయతీలకు 216 వార్డులకు నేడు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈసారి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మహిళలకు సర్పంచ్ల స్థానాలు తగ్గాయి. 1782 గ్రామ పంచాయతీలకు 891 గ్రామపంచాయతీ సర్పంచ్ల స్థానాలు మహిళలకు దక్కాల్సి ఉండగా 818 స్థానాలు మాత్రమే దక్కాయి. నల్లగొండ జిల్లాలో 405 సర్పంచుల స్థానాలు, సూర్యాపేట జిల్లాలో 213, యాదాద్రి భువనగిరి జిల్లాలో 200 సర్పంచుల స్థానాలు మహిళలకు కేటాయించారు. ఈసారి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలు నిబంధనల కారణంగా 73 స్థానాలు మహిళలకు తగ్గాయి. ఓటర్లలో కూడా మహిళలే ముందు వరుసలో ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో మహిళా ఓటర్లు 3,54,050 మంది ఓటర్లు, నల్లగొండ జిల్లాలో 5,42,589 మంది ఓటర్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,67,661 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొదటి, రెండవ విడతలో పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేయడంతో వివిధ పార్టీల ముఖ్య నేతలు రంగంలోకి దిగి బుజ్జగింపుల పర్వానికి శ్రీకారం చుట్టారు. పలుచోట్ల సర్పంచులకు పోటాపోటీగా ఒకే పార్టీ నుండి ఒకే వర్గం నుండి నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో నేతలకు తలనొప్పిగా మారింది. విత్ డ్రా చేయించేందుకు అవస్థలు పడుతున్నారు. ఈ ఎన్నికల్లో కొందరు నామినేషన్లు వేసి డబ్బుల వసూలుకు కొత్త ఎత్తుగడ వేస్తున్నట్లు తెలుస్తుంది. ఏదో ఒక రకంగా ఒప్పందం కుదురుంచుకొని బరిలో నుండి తప్పుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఉపసంహరించుకోవాలంటే ఎంతో కొంత ఆశ చూపడం తప్పనిసరి పరిస్థితి. ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేస్తున్నారు. తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా, అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా పెంచారు. ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేసి తనిఖీలను ఉధృతం చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఎన్నికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మంగళవారం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకుడు కోటి రామ స్వరూప్ ఆచార్యులు ... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్య ధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపో యారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## రామయ్య సేవలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క ప్రిన్సిపల్ సెక్రటరీ మాజీ ఐఏఎస్ అధికారి కే. ఎస్. శ్రీనివాసరాజు దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణ వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే దామోదర్ రావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠాన్ని దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాసస్త్యాన్ని వివరించారు . అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం శ్రీ లక్ష్మీ ౖ తాయారు అమ్మవారు సన్నిధిలో కార్యనిర్వహణ అధికారి శాలువాతో సత్కరించి శ్రీ స్వామివారి చిత్రపటం, మహా లడ్డు ప్రసాదం, కళ్యాణ అక్షి ంతలు అందజేశారు. వేద పండితులు వేదాశీర్వచనం గావించారు. ఆయన వెంట భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఖరారు కానున్న మొదటి విడత అభ్యర్థులు

### (మొదటి పేజీ తరువాయి..)

ప్రణాళికాబద్ధంగా ప్రచారం సాగిస్తున్నారు. అభివృద్ధి హామీలు, బేసిక్ సౌకర్యాల ప్రస్తావన, స్థానిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా మారింది. పెద్దఎత్తున ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు గ్రామాలను సందడి చేస్తున్నాయి. ఎన్నికల నిర్వాహణలో కట్టుదిట్టమైన చర్యలు ఎన్నికల శాఖ ఏవిధమైన నియమావళి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బృందాలను మోహరించింది. సున్నితమైన కేంద్రాల్లో అదనపు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తూ, మద్యం, డబ్బు పంపిణీపై నిఘా పెంచింది. ఓటర్లలో ఉత్సాహం గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల సందడి నెలకొన్నది. యువత నుండి వృద్ధుల వరకూ పోలింగ్ రోజున అధిక రికార్డు ఓటింగ్ జరుగుతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. అభ్యర్థులు చివరి నిమిషం వరకూ తమ వర్గాలను చైతన్య పరచడంలో తీరిక లేకుండా ప్రచార రంగంలో మునిగిపోయారు. గ్రామీణ ప్రజాస్వామ్య వేడుకకు నాంది పలికిన నామినేషన్ల పర్వం గడువు ముగియడంతో పల్లెపోరులో కొత్త ఉత్సాహం వెల్లివిరిసింది. చివరి రోజున అభ్యర్థులు, ప్రతినిధుల రద్దీతో మండల కేంద్రాలు, తహశీల్దార్ కార్యాలయాలు చిన్న జాతర వాతావరణాన్ని తలపించాయి. పరిశీలన అనంతరం పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారులు ఖరారు చేశారు. ఉపసంహరణ గడువు బుధవారం మధ్యాహ్నం వరకు ఉంది.

**ఖరారైన అభ్యర్థులు...**

నామినేషన్ల గడువు పూర్తవడంతో చివరి జాబితా స్పష్టమైంది. అనేక గ్రామాల్లో సర్పంచ్ స్థానాలకు బహుముఖ పోటీ నెలకొనగా, కొని వార్డుల్లో స్వతంత్రులు కూడా బరిలోకి దిగి ప్రధాన పార్టీల లెక్కలను మార్చేశారు. ముఖ్యంగా యువ అభ్యర్థుల సంఖ్య గణనీయంగా పెరగడం ఈసారి ప్రత్యేకత. మహిళల రిజర్వేషన్ ఉన్న సీట్లలో స్థానిక ప్రభావశీల కుటుంబాల మహిళలు బరిలోకి దిగడం గమనార్హం. సర్వేలు, వ్యూహాలతో దిగిన పార్టీ అభ్యర్థులకు స్వతంత్రులు గట్టి పోటీ ఇస్తున్నారు.

**ప్రచారంలో జోరు పెంచిన అభ్యర్థులు..**

తొలి విడత నామినేషన్ల గడువు ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ఓర ఓరిగా ప్రచారం నిర్వహించుకుంటున్నారు. కొన్ని గ్రామపంచాయతీలో స్వతంత్ర అభ్యర్థులు గట్టి పోటీని ఇచ్చే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఈ వాతావరణం ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బొమ్మలరామారం, రాజాపేట, తుర్కపల్లి, ఆలేరు మండలాల పరిధిలో కనిపిస్తుంది. పోటీలో ఉన్న అభ్యర్థులు అందరూ తమదైన శైలిలో ప్రచారానికి దిగుతున్నారు:

**జోరందుకున్న ఇంటింటి ప్రచారం..**

సోషల్ మీడియా ద్వారా యువతను ఆకట్టుకునే డిజిటల్ క్యాంపెయిన్లు, రాత్రివేళ గ్రామ చౌరస్తాల్లో జరిగే సమూహ సమావేశాలు, స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని హామీలతో వాగ్దాన యాత్రలు నిర్వహిస్తున్నారు ప్రధానంగా పోటీలో ఉన్న అభ్యర్థులు ఓరాఓరిగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో అభ్యర్థులు వ్యూహాలు మారుస్తూ ముందుకు సాగుతున్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, రైతు బోర్లకు అనుమతులు, విద్యుత్ సమస్యలు, పెండింగ్ బిల్లులు వంటి వాగ్దానాలు మరోసారి హాట్‌టాపిక్ అయ్యాయి. ఇదిలా ఉంటే కొన్ని గ్రామపంచాయతీల్లో పరిస్థితి భిన్నంగా కనిపించింది. పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రభావశీలుల చర్చలతో ఉభయపక్ష అంగీకారంతో కొన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఇది గ్రామాలల్లో అభివృద్ధికి ఆప్యాయతా వాతావరణానికి దోహద పడుతున్నట్లు కనిపిస్తుంది. ఎన్నికల ఖర్చుల తగ్గింపుకు ఏకగ్రీవ ఎన్నిక ప్రతీకగా నిలిచింది. ఏకగ్రీవమైన పంచాయతీల్లో ప్రభుత్వం తరఫున ప్రత్యేక ప్రోత్సాహకాలు, అభివృద్ధి నిధులు వచ్చే అవకాశముండటంతో గ్రామస్థులు కలిసికట్టుగా నిర్ణయించుకున్నట్లు సమాచారం.

బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లున్న గ్రామాల్లో నిజమైన లబ్ధిదారులు బరిలోకి దిగడంలో పల్లెల్లో ఎన్నికల వాతావరణం కోలహాలంగా కనిపిస్తుంది. ఎన్నికల కమిషన్ ఇప్పటికే అధిక పోలీసు బందోబస్తు, నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్టు సమాచారం. ఎదురుచూపుల్లో పల్లె ప్రజాస్వామ్యం, ఎవరు గెలుస్తారు? ఎవరి చేతికి గ్రామాభివృద్ధి కీలక బాధ్యత చేరుతుంది? ఏ వర్గం నాయకత్వం సత్తా చాటుతుంది? అనే ప్రశ్నలతో గ్రామాల నుంచి మండల కేంద్రాలదాకా రాజకీయ చర్చలు ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి.

## నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త డిసెంబర్ 2

మంగళవారం ఆమె నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు ,చిన్నపిల్లల వార్డు, ఐసీయూ తదితర వార్డులలో తనిఖీలు నిర్వహించారు. కాగా ప్రసూతి వార్డులో పురుషులు ఉండడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే అందరిని బయటకు పంపించాలని, పురుషులను ప్రసూతి వార్డులోకి ఎందుకు అనుమతించారని డ్యూటీ డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, ఇదే విషయంపై జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ పై సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ప్రసవించిన మహిళలకు సహాయకులు ఎక్కువమంది ఉండడం వల్ల చిన్న పిల్లలకు ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని ,అందువల్ల ఎక్కువ మంది ఉండకుండా, కేవలం ఒక్కరు మాత్రమే సహాయకులుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోని ప్రతి వార్డులో ఉన్న సీసీ కెమెరాలు, ఆరు బయట వాహనాలు నిలిపే చోట ఇతర ముఖ్యమైన స్థలాలలో ఉన్న సీసీ కెమెరాలను ఆమె తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని సీసీ కెమెరాలు నిరంతరం పనిచేయాలని ,ముఖ్యంగా ప్రధాన గేటు వద్ద ఉన్న సీసీ కెమెరాలు 24 గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ప్రత్యేకించి ఆటోలు నిలిపే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటిండెంట్ అరుణకుమారి, డాక్టర్ వందన, డాక్టర్ నగేష్, తదితరులు ఉన్నారు.

# అర్వపల్లిలో విషాదం

## ఇసుక ట్రాక్టర్ ఢీకొని విద్యుత్ ఆపరేటర్ మృతి

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 02(ప్రభాత వార్త)** అర్వపల్లి గ్రామంలో జనగామ-సూర్యాపేట హైవేపై మంగళవారం మధ్యాహ్నం జరిగిన భయానక ప్రమాదంలో గద్దగూటి మల్లయ్య (45) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అతి వేగంగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ వెనక నుండి బైక్‌ను ఢీకొట్టడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఢీకొన్న తీవ్రతకు బైక్ ట్రాక్టర్ ఇంజిన్ కింది ఇరుక్కుపోవడంతో, ట్రాక్టర్ రెండు చక్రాలు మల్లయ్యపై నుంచి దూసుకెళ్లాయి. మృతుడు అర్వపల్లి గ్రామానికి చెందినవారు కాగా, ప్రస్తుతం నాగారంలోని పజిగిరి సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. గత 25 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో ఆర్టిజెన్‌గా పనిచేస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో మల్లయ్య తన స్వగ్రామంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో తమ్ముడి కొడుకు మొదటి జన్మదిన వేడుకలకు హాజరు కావాల్సి ఉండగా ఈ ఘటన జరుగడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. నియంత్రణ లేక ఇష్టారాజ్యంగా ఇసుక ట్రాక్టర్ల అతివేగం.. ప్రమాదాలకు బలవుతున్న ప్రజలు గ్రామస్థుల కథనం ప్రకారం, అర్వపల్లి పరిసరాల్లో ఇసుక రీచ్ కార్యకలాపాల పేరుతో ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణా నడుస్తుందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రాక్టర్ డ్రైవర్లు స్పీడ్ లాక్‌లు తీసేసి వాహనాలను అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతున్నారని అర్వపల్లి గ్రామ ప్రజలు అనేకమార్లు ఆగ్రహం చేశారు. పోలీస్ విభాగం వాళ్ళు పలుమార్లు హెచ్చరించిన ట్రాక్టర్ డ్రైవర్లు పట్టించుకోకుండా అతివేగంగా వాహనాలు నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని



గ్రామస్తులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. మల్లయ్య మరణంతో గ్రామంలో విషాద ఛాయలు.. కన్నీటి పర్యంత మవుతున్న కుటుంబ సభ్యులు సంతోషకర వేడుక ఉండాల్సిన రోజు విషాదం నెలకొనడంతో ఆ కుటుంబం లో ఎవరిని కదిలించిన కన్నీటి పర్యంత మవుతున్నారు. చిన్నారి పుట్టిన రోజు జరుపుకునేందుకు బయల్దేరిన మల్లయ్య ఇక ఎప్పటికీ తిరిగి రాడనే వార్తతో కుటుంబ సభ్యులు, బంధువులు రోదనలు ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలించాయి. ఇలాంటి సంఘటనలు జరుగడం అత్యంత విచారకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియంత్రణ, స్పీడ్ పరిమితులు, పోలీస్ పహారా, ట్రాక్టర్ మానిటరింగ్ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**డిండి, డిసెంబర్ 2, ప్రభాతవార్త** డిండి పోలీస్ స్టేషన్ పరిధిలో టీ గౌరారం గ్రామ శివారులో హైవేపై పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహించుచుండగా, ఒక ట్రాక్టర్, ట్రాలీ నిండుగా అక్రమ ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిండి ఎస్ఐ సిహెచ్. బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. హెచ్చరించారు.

# మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదానం



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 02** నార్కెట్పల్లి మండల కేంద్రంలో మానసిక దివ్యాంగుల ఆశ్రమం " అక్షర కిరణం" లో ఉన్న పిల్లలకు మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేకల జ్యోతి వెంకన్న దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం చేశారు. ఏదో ఒక అంగవైకల్యంతో మానసిక వైకల్యంతో బాధపడుతున్న ఆశ్రమంలోని పిల్లలకు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కడుపునిండా అన్నం పెట్టిన దంపతులను భగవంతుడు చల్లగా చూడాలని ఆశ్రమ నిర్వాహకులు మేదరి కిరణ్ కుమార్ మరియు ఆశ్రమంలోని పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు.

# సుంకెనపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెహమాన్

**చిట్యాల రూరల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామశాఖ యువజన కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా షేక్ రెహమాన్, ఉపాధ్యక్షుడిగా బొంతల శ్రవణ్, ప్రధానకార్యదర్శిగా చింతకాయల నవీన్, కోశాధికారిగా దేవనబోయిన గణేష్ లతో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి ఆవుల సునీత యాదయ్య యాదవ్, మాజీ సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, గంగాపురం ఊషయ్య, ఆవుల అయిలయ్య, గోపగోని సత్తయ్య, యాదయ్య, శంకరయ్య, లింగస్వామి, నాగాచారి, లింగస్వామి, నరేష్, మత్స్యగిరి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**నార్కట్పల్లి ప్రభాకర్ డిసెంబర్ 02**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న గ్రామాలలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం నిధులను కేటాయించకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని, గ్రామ ప్రజలు అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యమని, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్న ఆకాంక్షతోనే నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఎమ్మెల్యే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి దామోదర్ రెడ్డి 50 మంది గ్రామ పార్టీ సీనియర్ నాయకులు, అనుచరులతో కలిసి ఆ పార్టీకి రాజీనామా చేసి చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి చిరుమర్తి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించి అధికార పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి విధేయుడుగా ఉంటూ అన్ని కార్యక్రమాలలో కూడా సహాయ సహకారాలు అందించినప్పటికీ పార్టీ నుండి స్థానిక సంస్థల ఎన్నికలలో గుర్తింపు లభించక తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించకపోవడంతో ఆయన బీఆర్ఎస్ లో చేరినట్లు దామోదర్ రెడ్డి తెలిపారు.

# ఇంటి ఇంటి ప్రచారం ప్రారంభించిన జేరిపోతుల భరత్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 02** నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని చౌటబాయి (14వ) వార్డులో గల శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆశీస్సులతో ఇంటింటి ప్రచారం



ప్రారంభించిన నార్కట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జేరిపోతుల భరత్. భగవంతుని ఆశీస్సులతో గ్రామపంచాయతీ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని,తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు, గ్రామ యువకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

**తిరుమలగిరి డిసెంబర్ 2 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం లో చీకటి యాదయ్య వయసు సుమారు 60 సంవత్సరాలు రోజువారీగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి అకస్మాత్తుగా కింద పడడంతో తీవ్ర గాయాలు కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ లో ప్రవేటు ఆసుపత్రిలో చేర్చారు తేదీ 29 నవంబర్ 25 నుండి మూడు రోజులు అత్యవసర చికిత్స చేసినప్పటికీ 29 సోమవారం సాయంత్రం ఏడు గంటల సమయాన తుది శ్వాస వదిలాడు అతని రాత్రి పదిగంటలకు అతని సొంత గ్రామమైన వెలిశాలకు తీసుకొచ్చారు అతనికి ఇద్దరు కుమారుడు కుమారులు ఒక కూతురు భార్య ఉన్నారు వీరి కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ఎక్స్రేషియా 10 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు వారి కుటుంబం పై దయ ఉంచి ఆర్థిక సాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పలువురు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి శ్రద్ధాంజలి ఘటించారు

# 350 క్వింటాళ్ల నల్ల బెల్లం పౌడర్ స్వాధీనం

**మోతె, డిసెంబరు 2 ప్రభాతవార్త..**మోతె మండలం సింగరేణిపల్లి టోల్‌ప్లాజా వద్ద ఎక్సైజ్ అధికారులు భారీగా నల్ల బెల్లం పౌడర్‌ను పట్టుకున్నారు. నల్గొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు, నల్గొండ ఏసీ సంతోష్, సూర్యాపేట ఎక్సైజ్ ఎస్పీ ఆర్. లక్ష్మానాయక్ పర్యవేక్షణలో మంగళవారం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా అక్రమంగా రవాణా చేస్తున్న లారీ నుంచి 1167 బస్తాల్లో ఉన్న 350.1 క్వింటాళ్ల నల్ల బెల్లం పౌడర్, అలాగే సదరు లారీని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాహనంలో ఉన్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐవెంకటేశ్వర్లు, ఎస్సైలు గోపాల్ రావు, శోభారాణి, హెడ్ కానిస్టేబుల్ అప్సర్, కానిస్టేబుళ్లు వనజ, గౌతమి, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత

**వలిగొండ డిసెంబర్ 2 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భువనగిరి ఎస్ఓటి పోలీసులు తనిఖీలు భాగంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కారులో తరలిస్తున్న మద్యాన్ని పట్టుకొన్నారు. మండలంలోని సంకిశాల గ్రామానికి చెందిన మొగిలిపాక శ్రీకాంత్ గ్ర30బి3990 నెంబర్ గల కారులో తరలిస్తుండగా రెండు లీటర్ల రాయల్ స్టాగ్ 15 బాటిల్స్, 48 కోటర్ బాటిళ్లు,సుమారు 40వేల రూపాయల మద్యాన్ని, కార్ ను పట్టుకుని కేసు నమోదు చేసి స్థానిక పోలీసులకు అప్పజెప్పారు.

# పోటా పోటీగా నామినేషన్లు

**నడిగూడెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

:మండలంలో 16 గ్రామ పంచాయతీల సర్పంచులకు, 148 వార్డు సభ్యులకు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. గత మూడు రోజులుగా నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతూ మంగళవారం ముగిసింది. వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేయగా అధికార పార్టీ నుండి మాత్రం పోటాపోటీగా నామినేషన్లు వేశారు. నడిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కి 30 వరకు నామినేషన్లు వేశారు. పలు గ్రామాలలో ఒకే పార్టీకి చెందినవారు, ఒకే వర్గం నుండి పోటాపోటీగా నామినేషన్ వేయడంతో ఇక బుజ్జగించే పనిలో ముఖ్య నాయకులు నిమగ్నమయ్యారు. నేడు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ లో ఉపసంహరణకు మరో మూడు రోజులు గడువు ఉండడంతో ఈ లోపు బుజ్జగింపుల పర్వం పూర్తిగా వించి రంగంలో ఒకరిని నిలిపే విధంగా వివిధ పార్టీల ముఖ్య నాయకులు చర్యలు తీసుకుంటున్నారు. విత్ డ్రా చేసుకోవాలని బుజ్జగిస్తున్నారు. ఏ గ్రామంలో చూసినా ఎన్నికల హడావుడి వేడెక్కింది. నామినేషన్లు వేసే ప్రక్రియ ముగియడంతో ఇక ప్రచార కార్యక్రమంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. వివిధ పార్టీల ముఖ్య నేతలు మాత్రం ఒకరిని మాత్రమే రంగంలో ఉంచేలా చేస్తున్న వ్యూహాలు ఏ మేరకు ఫలిస్తాయో వేచి చూడాలి. నామినేషన్ దాఖలు చేసిన వారంతా తమకు అవకాశం ఇవ్వాలంటే తమకు అవకాశం ఇవ్వాలని పట్టుబడుతున్నారు. దీంతో బుజ్జగింపులు చేస్తున్నారు. చివరికి ఏదో ఒకటి ఆశ చూపి పోటీ నుండి విరమింప చేసే విధంగా ముఖ్య నాయకులు కృషి చేస్తున్నారు. బుజ్జగింపులు నేతలకు తలనొప్పిగా మారింది. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులకు సవాలుగా మారింది. ప్రచారంలోకి దూకేందుకు అభ్యర్థులు అన్ని సిద్ధం చేసుకుంటున్నారు. తమకు సీటు ఖాయం అనుకున్నా అభ్యర్థులు ప్రణాళిక బద్ధంగా ప్రచార పర్వానికి సిద్ధమవుతున్నారు.

## ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



**మునగాల, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

మండలంలో 6 క్లస్టర్ కేంద్రాలలో ఆదివారం నుండి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ మంగళవారం ప్రశాంతంగా ముగిసింది, డిసెంబర్ 4న బుధవారం గత మూడు రోజులుగా అభ్యర్థులు వేసిన నామినేషన్ పత్రాల పరిశీలన నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నియమా నిబంధనలో ప్రకారం సంబంధిత ధ్రువపత్రాలను జతచేసిన నామినేషన్ పత్రాలను ఆమోదిస్తూ, నియమ నిబంధనలను అను సరించని నామినేషన్లను తిరస్కరించడం జరుగుతుందని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తెలిపారు. మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తి కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా క్లస్టర్ రిటర్నింగ్ అధికారులు, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాల ను పరిశీలించిన కలెక్టర్



**మునగాల, డిసెంబర్ 2 , ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, వార్డు సభ్యల ఎన్నిక కొరకు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలలో 5 గంటల తర్వాత అభ్యర్థులు ఉంటే వారికి వరుస క్రమంలో టోకెన్లు జారీ చేయాలని సూచించారు. ఎక్కువ మంది అభ్యర్థులు ఉంటే మరో నామినేషన్ స్వీకరణ కౌంటర్ ను ఏర్పాటు చేసి నామినేషన్ లను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 3 నుండి 5 వ తేది వరకు హుజూర్నగర్ డివిజన్ లోని 7 మండలాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభవుతుందని ముందస్తుగా అభ్యర్థులు నామినేషన్ కు ఏర్పాట్లు చేసుకుంటే నామినేషన్ ప్రక్రియ సులభంగా పూర్తి అవుతుందని, అన్ని నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే అధికారుల ద్వారా తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యానారాయణ, డిప్యుటీ సిఈఓ శిరీష, ఎంపీఓ నరేష్, ఆర్ ఓ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లో నూతన కిరాణా వర్తక సంఘం.



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 02,ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం లో ఉన్న కిరాణా వర్తక సంఘ సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకొని. సమస్యలను పరిష్కరించుట కొరకు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కోకల రవీందర్,ప్రధాన కార్యదర్శి గా కూరెళ్ల రమేష్, కోశాధికారి గా నంగునూరి బాలరాజు(బాను), గౌరవ సలహాదారులు గా బెలిదే భాస్కర్,పోకల నాగరాజు, ఉపాధ్యక్షులుగా గార్లపాటి వెంకటేష్,పోకల కృష్ణ ,తోట వెంకటేష్,కార్యదర్శులు గా బెలిదే సుభాష్, చిన్ని నాగేందర్, గౌటి లక్ష్మీ నరసింహ,రంగ శేఖర్, మర్యాల నరసింహ, బెలిదే బాలనరసింహ,బెజగం సురేష్,తోట శ్రీశైలం,సోషల్ మీడియా కన్వీనర్ పులిగిల్ల బాల్ నరేష్, గౌరవ సభ్యులుగా ఉదయ్ , రాజు కుమార్ ,సతీష్ కుమార్,వీరేశం ,నరసింహ ,లోకేష్, శశికాంత్, అభి,నాగరాజు,శ్రీనివాస్ , హరీశ్,బాల్ నరసింహ పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

**హుజూర్ నగర్ రూరల్ , డిసెంబర్ 02 ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆర్డీవో వి . శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని వివిఎం ఉన్నత పాఠశాలలో పిఓలకు ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధి నిర్వహణలో సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా చూడాలని కోరారు. బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్,కౌంటింగ్ అంశాల పట్ల సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నామి నేషన్ ప్రక్రియ అనంతరం పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు, ఏర్పాట్ల పరిశీలన, బ్యాలెట్ పేపర్ల నిర్వహణ,ఓట్ల లెక్కింపు ప్రక్రియను అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధి కారులు,సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీ సుకోవాలన్నారు. కౌంటింగ్ సమయంలో ఎన్నికల నిబంధనలను ఖచ్చి తంగా పాటించాలని, కౌంటింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలన్నా రు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవిత,ఎంపీడీవో దేవి రెడ్డి సుమంత్ రెడ్డి,సూపరిండెంట్ జోగు శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ భూక్య సైదా నాయక్ , సిబ్బంది పాల్గొన్నారు.




## ఓటు హక్కు వినియోగంపై కళా ప్రదర్శన



**నడిగూడెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

నడిగూడెం మండలం బృందావనపురం గ్రామంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా కళాబృందం చే త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులు ఓటు హక్కును వినియోగించు కోవాలని నిర్వహించిన కళా ప్రదర్శన ఆకట్టుకుంది. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రభుత్వ ఖజానా నుంచి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపే శక్తి సర్పంచ్ పదవికి ఉంటుందని, అలాంటి పదవికి అర్హుడైన అభ్యర్థిని ఎన్నుకొని గ్రామ అభివృద్ధి కోసం ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత గంజాయ్ గంజాయి డ్రగ్స్ నిర్మూలన పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్. గంట బిక్షపతి. గడ్డం ఉదయ్. పల్లెల రాము. మాగి శంకర్. పాక ఉపేందర్. మద్దిరాల మంజుల. కుందమల్ల నాగలక్ష్మి. ములకలపల్లి మల్లమ్మ. సిరిపంగి రాధ. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**నడిగూడెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**



అనంతగిరి గ్రామపంచాయతీ , కోదాడ మండలం గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. కేంద్రాల్లో సాయంత్రం ఐదు గంటల తర్వాత నామినేషన్ వేసేందుకు అభ్యర్థులు ఉంటే టోకెన్లు జారీ చేయాలన్నారు. అనంతగిరి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు ఆన్లైన్ చేసే విధానాన్ని పరిశీలించారు. తప్పులు చోటు చేసుకోకుండా టీ పోల్ యాప్ లో నామినేషన్ల వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ లో హిమబిందు, వాజిద్ అలీ, ఎంపీడీవో ఇజాక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి.

**కోదాడ,, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**



పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేవలను పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని స్థానిక శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో నూతనంగా ఏర్పాటైన పోచంపల్లి బ్యాంకు శాఖను ఆమె ప్రారంభించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణంలో పలు బ్యాంకులు సేవలు అందించడానికి ముందుకు రావడం హర్షనీయమ న్నారు . బ్యాంకు చైర్మన్ తడకా రమేష్ మాట్లాడుతూ లాభాపేక్షతో కాకుండా చేనేత కార్మికులకు సంక్షేమ ఫలాలను అందజేయడానికి తమ బ్యాంకు స్థాపించబడిందన్నారు. వ్యాపార దృక్పథం కంటే సేవా దృక్పథమే లక్ష్యంగా తమ బ్యాంక్ సేవలందిస్తుందన్నారు. పట్టణ ప్రజలు తమ బ్యాంకు సేవలను పొందుతూ తమకు సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో దిలీప్ కుమార్, బ్రహ్మారెడ్డి, న్యాయవాది నాగు బండి కృష్ణమూర్తి నాయకులు సుందరి వెంకటేశ్వర్లు, బాల్రెడ్డి,కొత్త గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు

కేసముద్రం డిసెంబర్ 2 ప్రభాతవార్త....

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిలోయం ప్రార్థన మందిరం లో కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు జరిగాయి. క్రిస్మస్ పర్వదిన మాసంలో మండలంలోని పాస్టర్లు క్రైస్తవ సోదరులందరూ కలిసి ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు. ఇట్టి వేడుకలలో ముఖ్య అతిథులుగా పెనూయేల్ బాప్టిస్ట్ చర్చ్ దైవజనులు పి విక్టర్ బాబు రాజు పాల్గొని క్రిస్మస్ సందేశం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రమండలానికి వెళ్లి వచ్చిన జాన్ ఎర్విన్ మానవుడు అంతరిక్షానికి వెళ్లి రావడం గొప్ప కాదు గాని అంతరిక్షమును సృష్టి చేసిన దేవుడు ఈ భూమి మీదికి రావడం చాలా గొప్ప విషయమని అన్నారు ఏసుక్రీస్తు దేవుని స్వరూపము కలిగినవాడై దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనక మానవులను తమ పాపములనుండి విడిపించి రక్షి ంచడానికి లోక రక్షకుడిగా కన్య మరియ గర్భమున దీనుడుగా ఈ లోకంలో నరావతారిగా పుట్టడమే క్రిస్మస్ అని అన్నారు. బిషప్ మల్లెపాక తిమోతి,బిషప్ పిల్లి కుమారస్వామి,బిషప్ లివింగ్ వాటర్, రెవరెండ్ ఆర్ సామ్యూల్,దుర్గం సుధాకర్, అబ్రహం,క్రిస్మస్ కేకు కట్ చేసి పి విక్టర్ బాబు రాజ్ ఫెలోషిప్ పాస్టర్లు క్రిస్మస్ కేకును కట్ చేసి మండల ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ ఈఅధ్యక్షులు మునిగె జోసెఫ్ సురేష్,కార్యదర్శి ఖాతా పిలిఫ్,ఉపాధ్యక్షులు వల్లందాస్ సుధాకర్,ట్రెజరర్ జల్లె ఇజ్రాయిల్,జాయింట్ సెక్రెటరీ సామ్యూల్ కిరణ్, పాస్టర్లు మారేపాక రత్నం, అప్పాల పేతురు,ఇవన్ ప్రభుజీవన్,కెవి రూబెన్ పాల్, శ్రీధర్,కాలేపాక మహేందర్, ఇనుపల్లి పేతురు, మండలంలోని క్రైస్తవ సోదరులు సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలో పాల్గొన్న భక్తులు క్రిస్మస్ గీతాలు ఆలపించారు, చిన్నారులు నృత్యాలను చేసి యేసుక్రీస్తును ఘనపరచారు.



## ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

....సరైన ప్రణాళికతో చదివితేనే లక్ష్యం నెరవేరుతుంది :

. కేసముద్రం డిసెంబర్ 2 ప్రభాతవార్త..

..మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండ నందు మంగళవారం ఇండియా లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై కెరీర్ గైడ్ కోట కిషోర్ బాబు విద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు,విద్య అవకాశాలు,పలు అంశాలు పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియ చేయడమే కాకుండా విద్యార్థులుకు ఎప్పుడు అందుబాటు ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయిన చాట్ బాట్ నంబర్,హెల్ప్ లైన్ నంబర్ , వెబ్సైట్ ఉపయోగించి కెరీర్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ ప్రోగ్రాం ఎంతో ఉపయోగకరంగా ఉంది అని తెలిపినారు.అంతే కాకుండా విద్యార్థులు వివిధ కెరీర్స్ గురించి , విద్యార్థులు వారి కుటుంబ పరిస్థితులు ,ఆసక్తులు తెలుసుకునేందు కెరీర్ హ్యాండ్ బుక్స్, స్టూడెంట్ సెల్ఫ్ డిస్కవరీ బుక్ లెట్, కెరీర్ బ్యానర్ వంటి కెరీర్ మెటీరియల్ విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్టు తెలంగాణ స్టేట్ చాప్టర్ కో ఆర్డినేటర్ రమేష్ దొంత, ప్రాజెక్ట్ లీడ్ వాసుదేవ చారి నీ పాఠశాల సిబ్బంది మరియు మండల విద్య అధికారి కాలేరు యాదగిరి వారిని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్ఎంఎం డిపోను మానుకోటలోనే నిర్మించాలి

గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త

భారత రైల్వే వారు మహబూబాబాద్ ప్రాంతానికి మంజూరు చేసిన రైల్వే మెగా మెయింటినెన్స్ డిపోను ఎట్టి పరిస్థితుల్లో మహబూబాబాద్‌లోనే ఏర్పాటు చేసే విధంగా చూడాలని టిపిజెఏసి, టిజెఏసి నాయకులు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు ఆయా సంఘాల నాయకులు మైన శ్రీనివాసులు, డోలి సత్యనారాయణల ఆధ్వర్యంలో ఒక బృందం మంగళవారం మండలంలోని తావుర్యాతండాలోని హుసేన్‌నాయక్ నివాసగృహంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్‌లో నిర్మిస్తామని చెప్పిన ఈ ప్రాజెక్టును వేరే ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు కొనసాగుతున్న నేపథ్యంలో హుసేన్‌నాయక్‌ను కలిసి మాట్లాడినట్లు తెలిపారు. గిరిజన జనాభా అధికంగా ఉండి అభివృద్ధికి దూరంగా ఉన్న మానుకోట జిల్లాలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అది అమలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కాగా తమ వినతి పట్ల హుసేన్‌నాయక్ సానుకూలంగా స్పందించారని, ఆర్ఎంఎం డిపో మహబూబాబాద్ ప్రాంతంలోనే ఏర్పాటు చేయడం కోసం తాము కూడా గత కొంత కాలంగా కృషి చేస్తున్నామని, అది ఇక్కడే నిర్మాణం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో షేక్ జానీ, బి రవీందర్‌లు ఉన్నారు.



## తొలిగేదెవరు...మిగిలేదెవరు..!

పంచాయతి పోరుకు తేలనున్న లెక్క

నేడు నామినేషన్ల ఉపసంహరణ

గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త

పంచాయతి ఎన్నికల బరిలో నిలిచేదెవరో తేలే తుది ఘట్టం నేడు పూర్తి కానుంది. పంచాయతి ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో తొలిదశ పోలింగ్ జరుగుతున్న మండలాల్లో గూడూరు మండలం కూడా ఒకటి. ఇందుకొరకు గత నెల 27 నుండి నామినేషన్ల స్వీకరణకు తెరలేపి పరిశీలన, తిరస్కరణ ఘట్టాలను ముగించారు. మండలంలోని 41 గ్రామపంచాయతిలకు తొలివిడతలో ఎన్నికలు జరుగుతుండగా 41 సర్పంచ్ స్థానాలు, 354 వార్డు స్థానాలకు ఈనెల 11న పోలింగ్ జరగనుంది. ఎన్నికల బరిలో పాల్గొనేందుకు వివిధ పార్టీలు బలపరచిన అభ్యర్థులు సర్పంచ్ స్థానాల కొరకు 329 మంది, వార్డు స్థానాలకు 1048 మంది నామినేషన్లు దాఖలు చేసారు. పరిశీలన పర్వం పూర్తి చేసిన తర్వాత సర్పంచ్ అభ్యర్థులుగా 262 మంది, వార్డు స్థానాలకు 1014 మంది మిగిలారు. కాగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ఉండగా ఇందులో ఎందరు తప్పుకుంటారో...ఎందరు బరిలో నిలుస్తారోనన్న చర్చ మండల వ్యాప్తంగా వాడివేడిగా కొనసాగుతున్నది. విచిత్రమైన పొత్తులు, వింత సమీకరణాలతో రాజకీయ పెద్దలు పావులు కదుపుతున్న క్రమంలో ఎవరు ఎవరికి మద్దతునిస్తారు, ఎవరికి ఏ స్థానాలు కేటాయిస్తారన్న దానిపై ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన నాయకత్వం మంగళవారం రాత్రి వరకు ఎక్కడికక్కడ మంతనాలను కొనసాగించింది. ప్రధానంగా సర్పంచ్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొననున్నట్లు చెపుతున్న గూడూరు మేజర్ పంచాయతి ఎన్నికల విషయంలో కొనసాగుతున్న ఉత్కంఠ చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ మద్దతుతో ఎమ్మెల్యే మురళీనాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమానాయక్‌లు ప్రకటించిన అభ్యర్థి ఎన్నికల బరిలోకి ముందుకెళుతుండగా కాంగ్రెస్‌లోని మరోవర్గం బలపరుస్తున్న అభ్యర్థి బిఆర్ఎస్, బిజెపిల మద్దతు కూడగట్టుకొని గట్టిపోటీనిచ్చే దిశగా పావులు కదుపుతున్నారు. ఇప్పటికే ఈ ఇద్దరు అభ్యర్థులు తమ ఇంటింటి ప్రచారానికి కూడా తెరలేపి బల ప్రదర్శనకు దిగుతున్నారు. సోషల్ మీడియా వేదికగా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాగా మిగతా గ్రామపంచాయతీల్లో కూడా పార్టీల మధ్య పొత్తులు, పంపకాలతో ఆశావహులుగా ఉన్న అభ్యర్థులు తమ గెలుపును సుగమం చేసుకునే దిశగా అన్ని కోణాల్లో తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం కీలకం కానుంది. పోటీలో ఉండాలని స్వతహాగా నామినేషన్లు వేసిన వారు కొందరైతే పొత్తులు, పంపకాల వ్యవహారం తేలినతర్వాత బరి నుండి తప్పుకోవచ్చులేనని నామినేషన్లు వేసినవారు ఉన్నట్లు రాజకీయవర్గాలు చర్చించుకుంటుండగా బుధవారం ఎంతమంది తప్పుకుంటారో...ఎంతమంది పోరులో నిలబడతారో తెలియనుంది. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత గుర్తుల కేటాయింపు ఆ తెల్లవారి నుండే ప్రచార హోరు ప్రారంభం కానుంది.

## గంగారంలో నేటి నుండి నామినేషన్ల పర్వం

గంగారం డిసెంబర్ 2,ప్రభాతవార్త

మండలంలోని 12 గ్రామల సర్పంచ్,100 వార్డ్ మెంబర్స్ కు ఎన్నికల నామినేషన్ల కు,అధికారులు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారునేటి నుండి నామినేషన్ ప్రక్రియ మొదలవ్వగా మండలంలోని గంగారం, బావుం గొండ,కోవ , మర్రిగూడెం,కమారాం,పోనుగొండ్ల,దుబ్బగూడెం, మడగూడెం, తిరుమల గండి,కోడిశాల మిట్ట, గ్రామా పంచాయతీల్లో మొత్తంఓటర్లసంఖ్య పురుషులు ,4563, ఉ మొత్తం లో 9194 ఓట్లను ప్రజలు వినియోగించుకోనున్నారు

## గంగారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా బూర్క యాదగిరి

గంగారం డిసెంబర్ 2ప్రభాతవార్త



కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా,బూర్క యదగిరిని నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తెలిపారు పంచాయతీ రాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలతో నియమించినటువంటి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు

## మారుమోగిన అయ్యప్ప శరణుఘోష

ఆలయంలో నారికేళ పడిపూజ



గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త

గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్తులు శరణుఘోషతో మారుమోగింది. గూడూరుకు చెందిన నారికేళ గురుస్వామి హంసావత్ శ్రీనివాస్, త్రివేణి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పడిపూజ కార్యక్రమానికి అనుబంధంగా ఆరోజు ఉదయం పట్టణంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించి అదేరోజు రాత్రి లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో పదునెట్టాంబరి మండపం ఏర్పాటు చేసి నిర్వహించిన పడిపూజలో భక్తులు పాల్గొని అయ్యప్పస్వామిని కొలుచుకున్నారు. కేసముద్రం అయ్యప్ప ఆలయ ప్రధాన పూజారి, కేరళ తంత్రి విష్ణునారాయణ పొట్టి పడి పూజా కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో భక్తులు భజనపాటలు పాడుతూ భక్తి పారవశ్యంతో మైమరిచిపోయారు. అయ్యప్ప శరణుఘోష మధ్య పదునెట్టాంబరిపై కర్పూర దీపాలు వెలిగించి పరవశించిపోయారు. అర్ధరాత్రి వరకు కొనసాగిన పూజా కార్యక్రమం, అభిషేకాలు, భజనల తర్వాత భక్తులకు తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పానుగంటి శ్రీనివాస్, దారం శ్రీనివాస్, దోసపాటి శ్రీనివాస్, కల్వల రంజిత్, పురోహితుడు నరేష్‌శాస్త్రి, హంసావత్ దీపక్‌తో పాటు వివిధ స్థాయిల అయ్యప్పదీక్షా భక్తులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లోని పలు గ్రామాలలో నామినేషన్ ప్రక్రియ పరిశీలించిన డిసిపి

ధర్మసాగర్ డిసెంబర్ 2 (ప్రభాతవార్త):

మంగళవారం వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి కవిత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా దేవునూరు ధర్మసాగర్ గ్రామాలలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు.పోలీస్ సిబ్బంది స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలకు సూచించినారు.ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ సిఐ శ్రీధర్ రావు డీసీపీకి పూల మొక్క అందించి పోలీస్ స్టేషన్ లోకి ఆహ్వానం పలికారు. డిసిపి ఆర్టీసిపీ వివిధ రకాల రికార్డును పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ప్రజాస్వామ్య పాఠం..



మర్రిగూడ 2డిసెంబర్ ప్రభాతవా

మండలంలోని ఆదర్శ పాఠశాలలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన పాఠశాల స్థాయి ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. ప్రిన్సిపాల్ వ్యయ్యాల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సమన్వయంతో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ,"ప్రజాస్వామ్యం సజీవంగా ఉండాలంటే ఎన్నికలు ఎంతో ముఖ్యము. ఆ విలువను, ఆ ప్రాముఖ్యతను చిన్నప్పటి నుంచే పిల్లలకు తెలియజేయాలి. అందుకే పాఠశాల స్థాయిలోనే నిజమైన ఎన్నికల ప్రక్రియను చూపుతూ విద్యార్థులకు అనుభవం కల్పిస్తున్నాము" అని తెలిపారు. బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బూత్, ఓటింగ్ క్రమశిక్షణ వంటి అంశాలను ప్రత్యక్షంగా చూపిస్తూ, విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలను మేల్కొల్పే విధంగా సాగింది. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో తమ ఓటు హక్కును వినియోగించారు. పాఠశాల ఎన్నికలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కాకుండా, బాధ్యత, నియమ నిబంధనల పట్ల గౌరవం పెంచే దిశగా ఉపయుక్తమయ్యాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడంపై గ్రామస్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## శ్రీ గణపతి సచ్చినాందస్వామి చేతులమీదుగా బంగారు పతకం పొందిన రాజకుమారి



చండూరు, 2డిసెంబర్, ప్రభాతవార్త:

మైసూర్‌లో శ్రీ గణపతి సచ్చిదానందస్వామి దత్తపీఠంలో గీతా జయంతి సందర్భంగా నిర్వహించిన సామూహిక మత్ భగవద్గీత పారాయణం, కఠస్థ పరీక్షల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినవారికి బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభకనబరిచిన నల్లగొండజిల్లా చండూరు గ్రంధాలయ కమిటీ మాజీ చైర్మన్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్‌కు శ్రీ గణపతి సచ్చినాందస్వామి చేతులమీదుగా బంగారు పతకం పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భగవద్గీత పారాయణం చేయాలని, తద్వారా మన:శాంతిని పొందాలని కోరారు. కార్యక్రమానికి సహకరించిన కంఠస్థ పరీక్షలకోసం నేర్పించిన గురువులకు, పారాయణ కర్తలకు, కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియజేశారు.

## హనుమాన్, శివ స్వాములకు అన్నదానం..



కొండమల్లేపల్లి, 2డిసెంబర్, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో మంగళవారంరోజున ఆంజనేయ, శివ భక్తులకు చందంపేట విద్యుత్‌శాఖ ఏఈ పెద్దిశెట్టి వసంత్‌కుమార్ సింధు దంపతులు తమ కుటుంబసభ్యులతో కలిసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వాములు వారిని శాలువాతో సన్మానించి ఆశిస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులు పెద్దిశెట్టి కృష్ణయ్య అంజమ్మ దంపతులు, స్వాములు కొండల్, శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణ దినోత్సవం ర్యాలీ

మర్రిగూడ : 2 డిసెంబర్ ప్రభాత వా



జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. "పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత", "మొక్కలు నాటుదాం–కాలుష్యాన్ని నివారిద్దాం", "పర్యావరణాన్ని కాపాడుదాం–కాలుష్యాన్ని తగ్గిద్దాం","స్వచ్ఛమైన గాలి కావాలా? ప్రపంచాన్ని ఆకు పచ్చగా మార్చేయి" వంటి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్ మాట్లాడుతూ, ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. "మనసు కాలుష్యం మనిషి మనుగడకు ముప్పు.. పర్యావరణ కాలుష్యం మానవజాతి మనుగడకే ముప్పు" అని హితవు పలికారు. సమాజం మొత్తం పర్యావరణ పరిశుభ్రతకై కట్టుబడి పనిచేయాలన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. మంజులత, కొండ శ్రీనివాస్, సభావత్ వెంకట్ కుమార్‌తో పాటు అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆడబిడ్డను ఆశీర్వదించండి: సర్పంచ్ అభ్యర్థి చెరుకు రోజా

మర్రిగూడ /మునుగోడు: 2 డిసెంబర్ ప్రభాతవా



జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలందరూ ఆడబిడ్డను ఆశీర్వదించి ఆశీర్వచనాలు చేయాలని పలివెల గ్రామానికి చెందిన ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి చెరుకు రోజా కోరారు. మంగళవారం ఆమె పలివెల గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలనుద్దేశించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ,"గ్రామంలో ఉన్న అన్ని వర్గాల పేద ప్రజలకు నిరంతరం సేవచేయడం నా ధ్యేయం. ప్రజలకు అందుబాటులో ఉండి, ఎవరికి ఏ ఆపద వచ్చినా మా కుటుంబసభ్యుల్లా అండగా నిలుస్తాను" అని తెలిపారు. తనపై ప్రజల నమ్మకం పెరుగుతున్నదని, సర్పంచ్ పదవికి తాను పోటీ చేయడానికి గ్రామస్తులే ప్రేరణగా మారారని ఆమె పేర్కొన్నారు. యువతతో పాటు మహిళలు కూడా తనకు ఆశీర్వాదం అందించి, భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేసే అవకాశం ఇవ్వాలని చెరుకు రోజా ప్రజలను కోరుతూ ప్రచారాన్ని కొనసాగించారు.

## మర్రిగూడలో పోలీసుల కవాతు - ఎన్నికల భద్రత చర్యలు పటిష్టం



మర్రిగూడ:2 డిసెంబర్ ప్రభాతవా

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలను పటిష్టం చేసింది. నాంపల్లి సీఐ దూది రాజు ఆధ్వర్యంలో మంగళవారం మర్రిగూడ గ్రామంలో పోలీసులు భారీగా కవాతు నిర్వహించారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరగాలని, ప్రజలు చిన్నపాటి ఘర్షణలకు కూడా తావివ్వకుండా అధికారులకు మరియు పోలీసులకి పూర్తి సహకారం అందించాలని సీఐ దూది రాజు ప్రజలను కోరారు. గ్రామంలో ఉద్రిక్తతలకు ఆస్కారం లేకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. ఈ కవాతులో మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి తో పాటు సర్కిల్ పరిధిలోని ఇతర ఎస్ఐలు, సిబ్బంది పాల్గొని గ్రామంలోని ప్రధాన వీధులలో పర్యటించారు.

## కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరిక

మర్రిగూడ 2డిసెంబర్ ప్రభాతవా

మర్రిగూడ మండలం ఖుదాబక్ష్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నర్సింగ్ గీత నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మర్రిగూడ మాజీ ఎంపిపి అనంత రాజు గౌడ్ సమక్షంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నర్సింగ్ గీత నరసింహ గౌడ్‌కు కండువా కప్పి సభ్యత్వం అందించారు. ఈ కార్యక్రమంలో కారింగ్ యాదయ్య, కోట్ల మధుకర్ లు కూడా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ నాయకత్వం ద్వారా మరింతగా సేవ చేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నరసింహ గౌడ్ వెల్లడించారు.




## రెండు గంటలకే మూతపడ్డ శివన్నగూడ పశువైద్యశాల

మర్రిగూడ 2 డిసెంబర్ ప్రభాతవార్త



మండలంలో ఉన్న శివన్నగూడ పశు వైద్యశాల సమయపాలన ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకుండా ఇష్టం వచ్చినట్లు నిర్వహిస్తున్నారు అక్కడి వైద్యులు. మంగళవారం రెండు గంటలు దాటిన తర్వాత వెటర్నరీ హాస్పిటల్ మూతపడి ఉన్న దర్శనం మనకు కనిపించింది. నోరులేని మూగజీవులకు ఎప్పుడు ఏమైతదో తెలియదు. ఉదయం 10:00 నుండి 4:00 వరకు డ్యూటీలు చేయాల్సిన డాక్టర్లు ఇలా మధ్యాహ్నం దాటితే హాస్పిటల్ బంద్ చేసి వెళ్లడం ఏ విధమైన చర్యని ప్రజలు అనుకుంటున్నారు. శివన్నగూడ, కుదబాక్షపెల్లి, వెంకెపల్లి, తండాలను ఆవరించుకొని గుట్టలు ఉన్నాయి. అక్కడ నివసించే వన్యప్రాణులకు ఏ సమయంలో అత్యవసరం అవుతుందో తెలియని పరిస్థితి. వైద్యులు క్రింది స్థాయి సిబ్బంది ఉదయం 10 గంటల నుండి 4:00 వరకు విధులు నిర్వహించాల్సి ఉండగా ఆచరణలో మాత్రం మమ అనిపిస్తున్నారు శివన్నగూడ వెటర్నరీ. స్థానిక ఎన్నికల సమయంలో పరిస్థితి ఇలా ఉంటే సాధన సమయంలో మనం అర్థం చేసుకోవచ్చు..? గ్రామ వీధుల్లో వీధి కుక్కలు సైతం స్వైర విహారం చేస్తున్నాయి. ఇష్టం వచ్చినట్లు పశు వైద్యశాలను బందు చేసి నిర్లక్ష్యంగా డ్యూటీలు చేస్తున్నట్లు ప్రజలనుండి విమర్శలు సైతం వెలువెత్తుతున్నాయి. కొన్ని సందర్భాల్లో అక్కడి డాక్టర్ మధ్యాహ్నం వరకు డ్యూటీ చేసి వెళ్లిన తర్వాత ఇక అసిస్టెంటే దిక్కు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ ఇలా నచ్చినట్లు విధులు నిర్వహించే వైద్యులపై చర్యలు ఉండవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలని పలువురు సూచిస్తున్నారు.

## అభివృద్ధి లక్ష్యం.. సేవే మార్గం తమ్ముడపల్లి సర్పంచ్ అభ్యర్థిగా చెల్లం

మర్రిగూడ: 2 డిసెంబర్ ప్రభాతవా



తమ్మడపల్లి గ్రామంలో జరుగుతున్న స్థానిక సంస్థల మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (దిశ) తరఫున చెల్లం పాండురంగారావు బరిలో నిలిచారు."అభివృద్ధి లక్ష్యం – సేవే నా మార్గం" అనే నినాదంతో గ్రామ ప్రజల్లో విస్తృత చర్చనీయాంశంగా మారారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తూ, ప్రజా కళాకారుడిగా జనాల్లో చైతన్యం నింపిన పాండురంగారావు గతంలో తెలంగాణ ప్రజానాట్య మండలి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి అంశాలపై ఆయన చేసిన ఉద్యమాలు స్థానిక ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. 2021లో ఆయన స్థాపించిన శిళిళి ఫౌండేషన్ సోషల్ సర్వీస్ సంస్థ ద్వారా విద్యాభివృద్ధి, పేదలకు అండగా నిలిచే కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నారు. సమాజమే తన కుటుంబమని భావించే ఆయనకు వ్యక్తిగత కోరికలు, ఆశలు లేకపోవడం విశేషం. సర్పంచ్ పదవికి పోటీ చేస్తూ తమ్మడపల్లి గ్రామ అభివృద్ధిపై పాండురంగారావు స్పష్టమైన దృష్టి వెల్లడించారు. గ్రామంలో విద్యా, వైద్య రంగాల మెరుగుదలకు కృషి చేయడంతో పాటు మాదకద్రవ్యాలు, మద్య పానాన్ని పూర్తిగా నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. యువత నోటుకు ఓటును అమ్ముకొని మత్తులో ఓటు హక్కును కోల్పోవద్దని పిలుపునిచ్చారు."ఆశ కోసం కాదు.. ఆశయం కోసం మాత్రమే ఈ ఎన్నికల బరిలోకి వచ్చాను. మీ ఓటు ఆశీర్వాదంగా నాకు దక్కితే తమ్మడపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నా శక్తి, సమయం అంతా వినియోగిస్తాను" అని పాండురంగారావు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఊరికో గ్రంథాలయం స్థాపించి...జ్ఞాన తెలంగాణను నిర్మించాలి

### గ్రంథాలయోద్యమకారులు,
### విపంచి ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్



**చిట్యాల రూరల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా మూడు విడతలుగా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలోకి దిగుతున్న సర్పంచ్ అభ్యర్థులు తమ మేనిఫెస్టోలో గ్రామాభివృద్ధికి ఉపయోగపడే గ్రంథాలయాల స్థాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామీణ గ్రంథాలయోద్యమ కారులు, విపంచి ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత గ్రామాల్లోని యువత కోసం ఒక్కో గ్రామంలో ఒక గ్రంథాలయం ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. పుస్తకాలు చదివే అలవాటు పెంపొందితే యువత చెడు ప్రభావాలకు దూరంగా ఉంటారని దీంతో గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఓటర్లను మద్యం మత్తులో ముంచడాన్ని నిరోధించి, విజ్ఞానాన్ని పంచే పుస్త కాలను అందించే బాధ్యత సర్పంచ్ అభ్యర్థులు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో యువత చెడు అలవాట్ల బారిన పడకుండా మత్తుపదార్థాలు, గంజాయి, డ్రగ్స్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం, కాలుష్యాన్ని నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉందని దీనిని నివారించేందుకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇస్తూ పైన పేర్కొన్న అంశాలను మేనిఫెస్టోలో చేర్చి ఎన్నికల అనంతరం పరిష్కారం చూపాలని కోరారు. గ్రామాల్లో గ్రంథాలయం ఏర్పాటుకు ముందుకు వచ్చే సర్పంచ్‌లకు విపంచి ఫౌండేషన్ తరఫున పుస్తకాలు, ఫర్నీచర్ అందజేస్తామని ఆయన తెలిపారు. ఊరికో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేస్తే జ్ఞాన తెలంగాణ నిర్మితమవుతుందని, ప్రముఖ రచయిత వట్టికోట అళ్వారు స్వామి కల సాకారమవుతుందని వ్యాఖ్యా నించారు. గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలనుకునే ఆసక్తి గల వారు 90103 24446 నంబర్‌ను సంప్రదించాలని శ్రీనివాస్ పేర్కొన్నారు.

# శరణ కీర్తనం.. స్వామి వైభవం

### పిట్టంపల్లిలో వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ





**చిట్యాల రూరల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త :** స్వామి అయ్యప్ప... శరణం అయ్యప్ప... మణికంఠ మందారం... గురుస్వాములు బంగారం అంటూ కరిమళ వాసుడు, హరిహరసుత అయ్యప్ప స్వామిని కొలుస్తూ చిట్యాల మండలం లోని పిట్టంపల్లి గ్రామంలో సోమవారం రాత్రి మహాపడి పూజా మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన తుమ్మల యాదిరెడ్డి ఉమా, ఆయన కుమారులు కత్తిస్వామి తుమ్మల వెంకట్ రెడ్డి రజిత, కన్నెస్వామి తుమ్మల మహిపాల్ రెడ్డి సాయిసింధు దంపతులు తమ ఇంటి వద్ద కేరళ సంప్రదాయ పద్ధతిలో గురుస్వామి నేలంటి వెంకటరమణ (అయ్యప్ప) ఆధ్వర్యంలో సాగర్ గురుస్వామి చేతుల మీదుగా జరిగిన ఈ పడిపూజకు మండలంలోని సమీప గ్రామాల నుంచి మాల ధరించిన స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈసంద ర్భంగా విఘ్నేశ్వర, కుమారస్వామి, పదునెట్టాంబడి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. 18 రకాల అభిషేకాలు, 36 రకాల కలశపూజలు, నైవేద్యం, మహాహారతితో పాటు మహాపడిని వెలిగించారు. స్వాములు ఆలపించిన అయ్యప్ప పాటలు, సంకీర్తనలతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. స్వాముల శరణు ఘోషతో పిట్టంపల్లి భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవుని నామస్మరణలోనే మనిషికి ముక్తి లభిస్తుందని, భగవంతుని ధ్యానంతో మనిషి ప్రశాంతత పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# బీటెక్ కాలేజ్ కాంట్రాక్ట్ ప్రొఫెసర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలి...

### అఖిలపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్




**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 02** నల్గొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ పద్ధతిలో బోధనా బాధ్యతలు నిర్వహిస్తున్న దుర్గాప్రసాద్ అనే కాంట్రాక్ట్ ప్రొఫెసర్ విద్యార్థుల నుంచి టాస్క్ పేరుతో మూడు లక్షల డబ్బులు వసూలు చేశారని వచ్చిన విద్యార్థుల ఆరోపణల నేపథ్యంలో, బీటెక్ కాలేజ్ ప్రధాన గేటు వద్ద అఖిలపక్ష విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి, బి సీ సంఘం, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ యు, నాయకులు మాట్లాడుతూ విద్యార్థులపై అన్యాయంగా ఆర్థిక భారం మోపే చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ అంశంపై విశ్వవిద్యాలయం పూర్తి స్థాయి విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని విధుల్లో నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అఖిలపక్ష విద్యార్థి సంఘాలు, విద్యార్థుల హక్కుల పరిరక్షణే తమ లక్ష్యమని, విచారణ పూర్తయ్యే వరకు తమ ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు వాడపల్లి నవీన్, బీసీ సంఘం నాయకులు కర్ణాకర్, ఎస్ఎఫ్ఐ రవి, స్వేరో స్టూడెంట్ యూనియన్ సురేష్, పిడిఎస్యు నాయకులు హర్ష తో పాటు వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళలపై హింసకు వ్యతిరేక పోరాటం సమిష్టి బాధ్యత

### ఎం జి యు అవగాహన సదస్సులో వక్తలు.

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 02** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సహాయం కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో "మహిళలపై హింస " అంశంపై లయన్స్ క్లబ్ సహకారంతో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ పట్టణ వైద్యులు డా రాజేశ్వరి, డా మంజుల, డా విశ్వజ్యోతి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డా రాజేశ్వరి మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలు అనేక రూపాలలో హింసను ఎదుర్కొంటున్నట్లు, ముఖ్యంగా డిజిటల్ హింస నానాటికి పెరిగి పోతున్న క్రమాన్ని వివరించారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ సదుపాయాలను న్యాయపరమైన సలహాలు, సూచనలు అందించే మహిళ పోలీస్ స్టేషన్, సఖి సెంటర్ మరియు న్యాయ సదన్ సేవలను వివరించారు. డావిశ్వ జ్యోతి మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా యువతులు మంచి పౌష్టికాహారం వ్యాయామాలు తో శారీరక మానసిక ఆరోగ్య కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ స్వీయ క్రమశిక్షణ మరియు నిరంతర పరిశ్రమతో ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయం సెంటర్ కోఆర్డినేటర్ డా సూరం శ్వేత, డా లక్ష్మీప్రభ , డా వై ప్రశాంతి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా అరుణప్రియ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు మరియు లయన్స్ క్లబ్ సభ్యులు ఏదుల్ల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఖరారు...

### అధికారికంగా ప్రకటించిన ఎమ్మెల్యే



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 02** నార్కెట్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పట్టణ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ అభ్యర్థిత్వాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అధికారికంగా ఖరారు చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నార్కెట్పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భరత్ ను ప్రకటించి ఎన్నికలలో గెలవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. దీంతో గత కొన్ని రోజులుగా నెల కొని ఉన్న ఉత్కంఠకు తెరదించినట్లయ్యింది. పార్టీ సీనియర్ నాయకులు, యువత భరత్ గెలుపుకు కృషి చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి భరత్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, ఎమ్మెల్యే ఆశీస్సులతో గ్రామాన్ని అని రంగాలలో కూడా అభివృద్ధి పరచడానికి పూర్తి కృషి చేస్తానని, సీనియర్ నాయకులు, యువ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు తన గెలుపుకు సహకరించాలని కోరారు.

# ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి

### చిట్యాల, డిసెంబర్ 2, ప్రభాతవార్త



మున్సిపాలిటీ కేంద్రంలో నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని స్థానిక ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు మున్సిపల్ అధికారు లను కోరారు. డిసెంబర్ 2, కాలుష్య నివారణ దినోత్సవం పురస్క రించుకొని మంగళవారం రోజున విద్యార్థులు మున్సిపల్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్ మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ ఆరోగ్యానికి హాని కలిగి స్తుందని, కిరాణా, కూరగాయలు, పండ్లు, పాలు తదితర వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ బ్యాగులను వాడటం వల్ల మానవాళి అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా చిట్యాల పట్టణాన్ని తీర్చిదిద్దాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట పాఠశాల సిబ్బంది నమ్ముల ఆనందకుమార్, కె లింగస్వామి, విద్యార్థులు ఉన్నారు.

# మహోన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం

### నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 02

నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలో సృష్టి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రతినెల అమావాస్య పౌర్ణమికి స్వామి వారి విశేష పూజలు మహాన ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడతారు కార్యక్రమాలలో భాగంగా ఈ నెల నాలుగో తేదీన ఆలయంలో పూజ అభిషేకము అలంకరణ అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయబడుతుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు, అన్న ప్రసాద వితరణ కమిటీ వ్యవస్థాపకులు గడగోజు సత్యనారాయణ చారి, సభ్యులు కోరారు.

# ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమం ద్వారా సైబర్ నేరాల పట్ల అవగాహన

### సైబర్ నేరాల నివారణపై పోలీస్ శాఖ కృషి
### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్






**నల్గొండ టౌన్ డిసెంబర్ 02, ప్రభాత వార్త:** నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 42 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 02 నుండి జనవరి 12 వరకు ప్రతి వారం ఒక్క ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాల రూపంలో చేపట్టబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కళాశాల విద్యార్థినులు, విద్యార్థులకు ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం విద్యార్థులతో సైబర్ నేరాలకు మోసపోకూడదనే ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ విద్యార్థులతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతీ రోజూ సుమారు రూ.2 వేల కోట్లు సైబర్ మోసాల ద్వారా నష్టం జరుగుతోందని తెలిపారు. దీనిని నివారించగల మార్గం ప్రజల్లో అవగాహన పెంపుదలేనని చెప్పారు. చదువుకున్న యువత సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటే తమ కుటుంబ సభ్యులకు, పరిసరాల్లోని ప్రజలకు కూడా తెలియజేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే సైబర్ నేరగాళ్లు లోన్ యాప్స్, ఆన్లైన్ లింక్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఫ్రాడ్ కాల్స్, ఓటిపి స్కామ్స్, డిజిటల్ అరెస్ట్, వాట్సప్/ట్విట్టర్ లింక్స్, ఆన్లైన్ స్క్రాచ్ కార్డ్స్, ఏపీకే ఫైల్స్ వంటి పద్ధతులతో మోసాలను చేస్తున్నారు కాబట్టి ఏ అనుమానాస్పద లింకులు, ఫైళ్ళు క్లిక్ చేయవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, ఎన్సిఆర్పి పోర్టల్ ([illegible]) లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ తక్షణ చర్య తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఎస్ఐ విష్ణు, 2 టౌన్ ఎస్ఐ సైదులు, కళాశాల విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంకర మిల్లు దుమ్ము, ధూళితో అవస్థలు పడుతున్న విద్యార్థులు

### కలుషితమైతున్న ఆహారం, తాగునీరు
### విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు




**నల్గొండ రూరల్ డిసెంబర్ 02, ప్రభాతవార్త:** నల్లగొండ మండలం చందన పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. వారు మాట్లాడుతూ.. పాఠశాలకు కూతవేటు దూరంలో ఉన్న కంకర మిల్లు ద్వారా కంకర డస్ట్, దుమ్ము వెదజల్లుతూ విద్యార్థులు అనారోగ్య పాలవుతున్నారని పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా అధిక కంకర లోడుతో టిప్పర్లు పాఠశాల పక్కనే ఉన్న రోడ్డు వెంట వెళ్లడంతో విపరీతమైన దుమ్ము చెలరేగి విద్యార్థులు తినే ఆహారంలో కలిసి కలుషిత మైతుందని ఉపాధ్యాయులు విద్యార్థులు వాపోతున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండుతున్న సమయంలో కంకర డస్ట్ లోడుతో టిప్పర్లు ఓవర్ స్పీడ్ లో దూసుకెల్లడంతో ఆ డస్ట్ అంతా గాలిలో కలిసి పాఠశాల పిల్లలపైన, పాఠశాలలో ఉన్న చెట్ల పైన పడడంతో చెట్లని తెల్లగా మారిపోయి వాడిపోతున్నాయని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు పాఠశాలకు వస్తున్న క్రమంలో కూడా టిప్పర్లు స్పీడుగా దూసుకెళ్తున్నాయని దీంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఇట్టి విషయాన్ని కంకర మిల్లు నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లిన వారు ఏమాత్రం స్పందించడం లేదని ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. దుమ్ము లేవకుండా రోడ్ల మీద నీళ్లు చల్లి, కంకర టిప్పర్లు నెమ్మదిగా వెళ్లాలని కోరుతున్నారు. కంకర మిల్లు స్కూలుకు దగ్గరలో ఉండడంతో నిత్యం కంకర డస్ట్ దుమ్ముతో ఊపిరి పీల్చుకోలేక అనారోగ్య పాలై విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొంటుందని ఇప్పటికైనా మైనింగ్ అధికారులు స్పందించి కంకర మిల్లుకు సంబంధించిన దుమ్ము ధూళి రాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అదేవిధంగా కంకర డస్టతో వెళ్తున్న టిప్పర్ ట్రక్కు పైన టార్పాలిన్ కట్టుకొని వెళ్లాలని కోరారు. దుమ్ము ధూళితో ముఖ్యంగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వండుతున్న సందర్భంలో భోజన పదార్థాలు కలుషితం అవుతున్నాయని ఆహారం భుజించిన విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఈ సమస్యను జిల్లా అధికారులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయుల, విద్యార్థులు కోరుతున్నారు. పాఠశాలకు కంకర మిల్లు దుమ్ము రాకుండా చర్యలు తీసుకోవాలి.. ప్రధానోపాధ్యాయుడు ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కోరారు.

# అభ్యర్థుల గెలుపుకు సైనికుల్లా పని చేయాలి

### ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి (పి.ఏ.పల్లి)డిశంబర్ 02 ప్రభాత వార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా ఎమ్మెల్యే హాజరై గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పలు సలహాలు, సూచనలు చేసి మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులందరూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని ప్రతీ ఒక్క కార్యకర్త సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కష్టపడాలని అలాగే ప్రతిపక్షాలు అవలంబించే తీరును ప్రజలకు ఎప్పటికప్పుడు తెలుపుతూ చైతన్యంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కోసం కట్టుదిట్టంగా పని చేయాలన్నారు అనంతరం గోల్లపల్లి గ్రామా మాజీ సర్పంచ్ రంగాచారి గత కొన్ని రోజుల క్రితం బుర్రకథలో అవార్డు వచ్చిన సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఊజ్జిని యాదగిరి రావు, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపీటీసీ గునమోని కృష్ణయ్య, వెంకట నర్సింహా రెడ్డి, గుండ్లపల్లి నర్సి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శివ కృష్ణ, గునమోని శ్రీశైలం యాదవ్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






# కేజీబివీలో కుక్ నియామకాలకు ధరఖాస్తుల ఆహ్వానం

### ఎంఈవో అంజయ్య



**చింతపల్లి (పి.ఏ. పల్లి) డిశంబర్ 2 ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న మూడు కుక్ నియామకాలకు మహిళా అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో నీరుడు అంజయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక అసిస్టెంట్ కుక్ భర్తీకి ధరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. వంటలో అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి, అర్హతగల మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అభ్యర్థులు తమ ధరఖాస్తులను చింతపల్లి మానవ వనరుల విద్యాకేంద్రంలో అందజేయాలని,. వీరికి డైలీ వేజ్ కింద రోజుకు 300రూపాయలు అందిస్తామని ఎంఈవో ప్రకటనలో పేర్కొన్నారు

# బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**చింతపల్లి(పి.ఏ.పల్లి) డిశంబర్ 02 ప్రభాత వార్త:** స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. మంగళవారం సీనియర్ నాయకులు అండేకార్ అశోక్, మాజీ సర్పంచ్ నాదరి రమేష్, అండేకార్ వెంకటేష్ తోపాటు పలువురు రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ళలో కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే మన అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. రెండేళ్ల నుండి కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ చేసిన మోసాలు, బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ప్రజల వద్దకు వెళ్లాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అద్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, కుంభం శ్రీశేలం గౌడ్, తదితరులు ఉన్నారు.

# పోటీలో ఉన్నా.. గుర్తు రాలేదు.. తనను గుర్తుంచు కోండి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త :** పల్లెల్లో గ్రామపంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. నామపత్రాల సమర్పణ, పరిశీలన పూర్తి కావడంతో ప్రచారం జోరందుకుంటోంది. ఒక్కో గ్రామపంచాయతీలో ముగ్గురు, నలుగురు అభ్యర్థులు సర్పంచి బరిలో నిలుస్తున్నారు. రెండు నామి నేషన్లు వేసిన వారు ఒకదాన్ని ఉపసంహరించుకోవడంతో పాటు ప్రధాన పార్టీల అభ్యర్థులు కాకుండా ఒకరిద్దరు మినహా అందరూ పోటీ నుంచి తప్పుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ప్రచారం చేస్తున్న సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థులకు బుధవారం గుర్తులు కేటాయించ నున్నారు. అయినా ప్రచారం ప్రారంభించారు. కానీ ఫలానా గుర్తుకు ఓటేయ్యాలని చెప్పలేక పోతున్నారు. పోటీలో ఉన్నానని, తనను గుర్తుంచుకోవాలని మాత్రం ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్

రామన్నపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ సి.జగదీష్ సమక్షంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ కళాశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన, విద్యార్దులు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు. విద్యార్దులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అఘాయిత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో, అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్ధులకు



ఏదైనా ఇబ్బందులు ఉంటే లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా లీగల్ సర్వీసెస్ దృష్టికి తీసుకువచ్చి, సమస్యలు పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం వి.నర్సింహ రావు, ఎం.వెంకట్ రెడ్డి, కె.శ్రావణ్, విద్యార్దులు పాల్గొన్నారు.

# నీటి నిల్వలను తొలగించాలి

రామన్నపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త

రామన్నపేట !!సిరిపురం గ్రామాల మధ్య ఉన్న రైల్వే ట్రాక్ అండర్ పాస్ దారిలో నిలిచిపోయి ఉన్న నీటి నిల్వలను తొలగించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం నీరు నిలిచిపోయిన రైల్వే ట్రాక్ అండర్ పాస్ వద్ద పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం కురిసిన వర్షాలతో ఈ అండర్ పాస్ వద్ద నీరు నిలిచిపోయి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్న రైల్వే అధికారులు నిరక్ష ్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇక్కడ నిలిచిపోయిన మోకాళ్ళ లోతు నీళ్ల నుండి ప్రయాణం సాగించలేక ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని, ప్రతి సంవత్సరం



వర్షాకాలం రాగానే ఈ సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం చూపాకపోవడం విచారకరమని, ఇప్పటికైనా సమస్యను పరిష్కరించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోశిక చక్రపాణి, గంజి సత్యనారాయణ, కంకల మల్లేశం, నిమ్మల మధు, బడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## చిరుమర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

రామన్నపేట, డిసెంబర్ 2 ప్రభాతవా

మండలం లోని బోగారం బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి రమేష్ గౌడ్ సహకారంతో గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత కూనూరు సాయి కుమార్ గౌడ్ తన కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో నార్కట్ పల్లి వారి క్యాంపు కార్యాలయంలో మంగళవారంబి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోస పూరితమైన హామీలు ఇచ్చారని విమర్శించారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు మొగ్గ



చూపినప్పటికీ, మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన నాటినుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏమీ అందించలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కోసం ఈ చేరికలు నిదర్శనంగా నిలుస్తాయని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోగారం గ్రామ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు లీకేజీ నీటిలో మునిగిన పంట పొలాలను కాపాడాలి

భువనగిరి రూరల్ డిసెంబర్ 2 ప్రభాతవార్త

:భువనగిరి పట్టణ పెద్ద చెరువు క్రింద ఆయకట్టులో నీటిలో మునిగిన వరి పంటలను ఆదుకునే విధంగా చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మంగళవారం ఇరిగేషన్ శాఖ ఈఈ శైలేందర్ ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతాతనగర్ ఆలూగు నుండి ఆరు మోరీల ద్వారా యాదనోని చెరువు వరకు కెనాల్ నిర్మాణం చేపట్టాలని, పెద్ద చెరువు నీళ్లను రిజర్వాయర్ గా ప్రకటించి భూగర్భ జలాలు ఉండే విధంగా రానున్న రోజులలో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఇరిగేషన్ ఈఈ శైలేందర్ చెరువు ద్వారా లీకేజీలను అరికట్టి తాత్కాలిక సమస్యల నుండి రైతులను



ఆదుకుంటామని,కెనాల్ నిర్మాణం చేయడానికి అధికారులకు ప్రతిపాదనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు నక్కల అంజయ్య యాదవ్,నక్కల ముత్యాలు యాదవ్,ఊదరి మల్లేష్, అల్లం అంజయ్య,కుచ్చుల సుధాకర్, గుండబోయిన నరసింహ, కుచ్చుల సత్తయ్య యాదవ్, ఉదరి నరసింహ,శ్రీశైలం కట్ల శివయ్య,బాల మల్లేష్, మహేష్ ఊదరి లక్ష్మయ్య, యాదగిరి,బసవయ్య, పార్వతి పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

బీబీనగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి హనుమంత రావు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల రెండవ విడత నామినేషన్ లో భాగంగా బీబీనగర్ మండలం గూడూరు క్లస్టర్, బీబీనగర్ క్లస్టర్ లో నామినేషన్ ల ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు.రెండవ విడత నామినేషన్ చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.సాయత్రం 5 గంటల లోపు నామినేషన్ కోసం కేంద్రంలోకి వచ్చిన వారి అందరికీ టోకెన్ సిస్టం ద్వారా నామినేషన్ లు స్వీకరించాలి. 5 గంటల తర్వాత వచ్చిన వారికి నామినేషన్ వేసే అవకాశం లేదని అన్నారు.పోలీస్ బందోబస్తు ను ఏర్పాటు చేసుకొని సాయత్రం 5 గంటల తర్వాత బారికేడ్ లను ఏర్పాటు చేసి మూసి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాల పరిశీలన

త్రిపురా రం,డిసెంబర్ 2. ప్రభాతవార్త:.

గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపట్టిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా త్రిపురారం,బొర్రాయి పాలెం తదితర నామినేషన్ కేంద్రాలను తహశీల్దార్ గాజుల ప్రమీల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో అభ్యర్థుల



సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, రిజర్వేషన్ల ప్రకటన తదితర ఏర్పాట్లను పరిశీలించి అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరించాలన్నారు. ఆమె వెంట ఎం.ఆర్.ఐ గుండెబోయిన సైదులు యాదవ్ తదితరులున్నారు.




## విద్యార్థులు ఆరోగ్యపట్ల శ్రద్ధ వహించాలి

ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి

రామన్నపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త



విద్యార్థులందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రధానోపాధ్యాయులు పి. మోహన్ రెడ్డి సూచించారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం ధీవీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ సౌజన్యంతో నిర్వహించిన హెల్త్ క్యాంపును ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జలుబు, ఇలాంటి విష జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. 350 మంది విద్యార్థులు ఈ హెల్త్ క్యాంపులో పాల్గొనగా వైద్యులు వారిని పరీక్షి ంచి తగిన మందులను, అవసరమైన వారికి కంటి అద్దాలను అందించినట్లు మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జయంత్ కుమార్, శివ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ధీవీస్ కంపెనీ ప్రతినిధులు ఎస్. సాయి కృష్ణ జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ హనుమంతరావు

బీబీనగర్ డిసెంబర్ 2 ప్రభాతవార్త

నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి హనుమంత రావు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల రెండవ విడత నామినేషన్ లో భాగంగా బీబీనగర్ మండలం గూడూరు క్లస్టర్, బీబీనగర్ క్లస్టర్ లో నామినేషన్ ల ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు.రెండవ విడత నామినేషన్ చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.సాయత్రం 5 గంటల లోపు నామినేషన్ కోసం కేంద్రంలోకి వచ్చిన వారి అందరికీ టోకెన్ సిస్టం ద్వారా నామినేషన్ లు స్వీకరించాలి. 5 గంటల తర్వాత వచ్చిన వారికి నామినేషన్ వేసే అవకాశం లేదని అన్నారు.పోలీస్ బందోబస్తు ను ఏర్పాటు చేసుకొని సాయత్రం 5 గంటల తర్వాత బారికేడ్ లను ఏర్పాటు చేసి మూసి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వేసంగి విత్తనాలు అందుబాట్లో ఉన్నాయి

త్రిపురారం,డిసెంబర్ 2. ప్రభాతవార్త:.

వేసంగి సీజన్ కు అవసరమైన వ రి విత్తనాలు కంప సాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం నందు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. లింగయ్య తెలిపారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆయకట్టు, ఆయకట్టేతర ప్రాంతాల్లో వరి సాగు చేస్తున్న రైతులు తక్కువ కంఠకాలం గల కేఎన్ఎం 118, కే ఎన్ ఎం 16 38, ఆర్ఎన్ఆర్ 15048, కే పి ఎస్ 625, జేజిఎల్ 24423 తదితర ఒరి వంగడాలు అందుబాటులో ఉన్నాయని అవసరమున్న రైతులు 9640370666 ను సంప్రదించాలన్నారు.

# ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా

**వేములపల్లి, డిసెంబర్ 02(ప్రభాత వార్త**

రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం మూడవ రోజు వామపక్షాలు కాంగ్రెస్ బలపరిచిన లక్ష్మీ మ్రదేవిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎలికట్టే భరత్ తో పాటు 8 మంది వార్డు సభ్యులుగా ఆమనగల్లు క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయం లో నామినేషన్ శాఖలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ మ్రదేవిగూడెం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఎలికట్టే భరత్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు.దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే అని నమ్మిన మహాత్మా గాంధీ సహకారం చేసేందుకు గ్రామ పంచాయతీ అభివృద్దే ధ్యేయంగా గ్రామ ప్రజలకు సేవకుడిగా పని చేసి పారదర్శక పాలన అందిస్తానన్నారు.ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని ప్రతి కుటుంబానికి మేలు



జరిగేలా గ్రామంలోనే ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని, మీ ఆశీర్వాదమే నా గెలుపుకు, గ్రామభివృద్ధికి పునాది అన్నారు. గ్రామంలోని ప్రతి సమస్యపై అవగాహన ఉన్న తనను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని..గ్రామ ప్రజల సమిష్టి కృషితో గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి గ్రామస్తుల సహాయంతోగ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఎం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అద్దె బకాయిలు చెల్లించాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

మహిళా, శిశు సంక్షేమ శాఖలో అద్దె ప్రాతిపదికన అద్దెకు నడుపుతున్న వాహనాల బకాయిలు చెల్లించాలని కోరుతూ మంగళవారం సంస్థ రాష్ట్ర డైరెక్టర్ శ్రుతి ఓజా కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అద్దె వాహనాల అసోసియేషన్ తరపున విన్నవించారు. ఈ సందర్భంగా వాహనాల నిర్వాహకులు మాట్లాడుతూ సీడీపీవో అధికారులతో పాటు ఇతర అవసరాల కోసం కార్యాలయాల నందు అధికారుల కొరకు ఏండ్ల తరబడిగా అద్దె ప్రతిపదికన వాహనాలు నడుపుతున్నామని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ




స్పందించి పది నెలల అద్దె బకాయిలు చెల్లించడం తో పాటు అద్దెలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ప్రతినిధులు(శ్రీశైలం, శ్రీను, శంకర్, సైదులు, కోటి ముత్యం, శ్రీకాంత్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక

**మాడుగులపల్లి, డిసెంబర్ 02(ప్రభాత వార**



అండర్ 19 బాలికల విభాగం లో,రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు,కన్నెకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వీరబోయిన అంజలి ఎంపి కైనట్లు పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు మర్నేని కార్లోస్ తెలిపారు.ఈ నెల 5 నుంచి సికింద్రాబాద్ లోని,వేస్లీ జూనియర్ కళాశాలలో జరగనున్న పోటీలలో పాల్గొననున్న అంజలి ని, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ యుగంధర్ రెడ్డి ఉపాధ్యాయులు,అభినందించారు.

# పేదలకు విద్య వైద్యం ఉచితంగా అందించాలి

**మాడుగుల శ్రీనివాస్**

**మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



పేద పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యం ఉచితంగా అందించాలని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సింగం శ్రీనివాస్ లు అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజన్ కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వెనుకబడిన తరగతులు, కులాల సంక్షేమం కోసం ప్రారంభించిన సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు చిన్నపంగా గోపయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బాబురావు, గౌరవ సలహాదారులు పీ డీ ఎడ్విన్ సూపర్ టెండెంట్ మట్టయ్య, డాక్టర్ రావిరాల అంజయ్య, రిటైర్డ్ తహసిల్దార్ మంగయ్య, దైద నాగయ్య, సంఘం ఉపాధ్యక్షులు తాళ్లపల్లి వినయ్, చావడ మధు కుమార్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభకు బందోబస్తుకు వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదం గాయపడిన పోలీసు సిబ్బంది

**గుర్రంపోడు, ప్రభాతవార్త,డిసెంబర్ 2:**



సోమవారం నారాయణపేట్ జిల్లా మక్తల్ లో జరిగిన ప్రజా పాలన విజయోత్స వాలలో భాగంగా ముఖ్యమంత్రి సభ బందోబస్తు నిమిత్తం వెళ్లి వస్తుండగా పోలీసు సిబ్బంది కారు గుర్రంపోడు మండలం జువ్విగూడెం వద్ద ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొని రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ముగ్గురు ఏ.ఎస్.ఐ లు ఒక హెడ్ కానిస్టేబుల్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు.రోడ్డు ప్రమాదానికి గురైన పోలీస్ సిబ్బందిని పరామర్శించిన జిల్లా ఎస్పీశరత్ చంద్ర పవార్ ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం పరామర్శించారు.

# ఠిశిబి ముగిసిన నామినేషన్ల పర్వం

**మిర్యాలగూడ ప్రభాతవార్త**



మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఆఖరి రోజు నామినేషన్ల పర్వం ముగిసింది. దామచర్ల మండల పరిధిలోని కొండ్రపోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని పగిడి రాధరామలింగయ్య యాదవ్ నామినేషన్ పత్రాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పొదిల వెంకన్న యాదవ్,కొండ రాంబాబు యాదవ్, పగిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం ముల్కల కాల్వ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని కొండ శ్వేత జోష్ గౌడ్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం గోగు వానిగూడెంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని దైద యశోద మురళి నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. మండలంలోని పలు గ్రామపంచాయతీలో నామినేషన్ల పర్వం కొనసాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్రావు,జంగ వెంకన్న యాదవ్, బొడ్డు సోమలింగం, శ్రీనివాస చారి, రామయ్య, చిన్న మారయ్య, పెద్ద మారయ్య తదితరులు పాల్గొన్నారు.




# మీ బిడ్డగా ఆశీర్వదించండి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా



**మాడుగులపల్లి, డిసెంబర్ 02(ప్రభాత వార్త**

స్థానిక గ్రామ పంచాయతీ, సర్పంచ్ ఎన్నికలలో, మీ బిడ్డగా ఆశీర్వదిస్తే అభివృద్ధికి కృషి చేస్తానని, దాచారం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బుర్రి సందీప్ యాదవ్ అన్నారు.మంగళవారం మాడుగులపల్లి క్లస్టర్ పరిధిలో, రిటర్నింగ్ అధికారి వెంకటమ్మ కు,నామినేషన్ పత్రాలను అందచేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు యర్రమాద సైదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పిల్లి కోటేష్ యాదవ్ తదితరులున్నారు.


# దరఖాస్తులకు ఆహ్వానం

**మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు యోగ శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన యోగాశిక్షకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.రంజిత మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తి ఉన్న యోగాపాసకులు ఈ నెల 6వ తేదీ వరకు పాఠశాలలో నేరుగా సమర్పించాలని కోరారు.

# కాంగ్రెస్, సీపీఎం బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బొమ్మకంటి కల్పన

**మాడుగులపల్లి, డిసెంబర్ 02(ప్రభాత వార్త**



కాంగ్రెస్ పార్టీ, సీపీఎం బలపర్చిన ఉమ్మడి అభ్యర్థి బొమ్మకంటి కల్పన,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామభివృద్ధికి, విద్యావంతులు, మహిళల ప్రోత్సాహం ఎంతో అవసరమని, గ్రామ అభివృద్ధికి, గ్రామ ప్రజలకు సేవ చేసేందుకు ఎల్లవేళలా అందరికి,అందుబాటులో ఉంటానని,.మీ బిడ్డగా ఆశీర్వదించాలని మంగళవారం ఆగామోత్కూర్ క్లస్టర్ లో, రిటర్నింగ్ అధికారి పద్మ కు నామినేషన్ అందచేసిన అనంతరం మాట్లాడారు. వారి వెంట నాయకులు వద్దే శ్రీనివాస్ రెడ్డి,బొమ్మకంటి కిరణ్,కాతోజు సతీష్ చారి,మినా రెడ్డి రాంరెడ్డి,తదితరులున్నారు.

# అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు నిషేధం

**మోతె డిసెంబర్ 2 ప్రభాత వార్త..**

.శాంతి భద్రతల పరిరక్షణ కు డిసెంబర్ 1 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ 1861 అమలు ఉంటుందని ఎస్పీ నరసింహా ఐపిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలు, రాస్తారోకోలు నిషేధమని, చట్టవ్యతిరేక, అశాంతి సృష్టించే చర్యలకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# హామీలు అమలు పరచండి కాంగ్రెస్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు..

**నేరేడుచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త**

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 85 లక్షల మహిళలకు నెలకు 2500, వృద్ధులకు 4000 పెన్షన్ అమలు కావడం లేదని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్ నుఉల్లంఘిస్తూ ప్రభుత్వ వాహనాలలో, హెలిక్యాప్టర్లలో తిరుగుతూ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారని పత్రికలలో, టీవీలలో పెద్ద పెద్ద అక్షరాలతో వస్తున్నప్పటికీ ఎన్నికల కమీషన్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరస్తుందని విమర్శించారు. చిన్న చిన్న విషయాలను విమర్శించే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లు ముఖ్యమంత్రి ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తున్నప్పటికీ స్పందించకపోవడం గమనిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్, బిజేపీ కుమ్మక్కయినట్లు ఉందని విమర్శించారు, ఈ



విషయంపై కేంద్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటీవల ఎన్నికలు జరిగిన జుబ్లీహిల్స్ కూడా దొంగ ఓట్లు చాలా ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిరూపించినప్పటికీ ఎన్నికల కమీషన్ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో ఎదురు దెబ్బతగులుతుందనే భయంతనే సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల వారిగా ప్రచారం చేస్తున్నారని, గతంలోకు ఎన్నడూ కూడా స్థానిక ఎన్నికల్లో సీఎం ప్రచారం చెయ్యలేదని అన్నారు. బీసీల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ చివరికి బీసీలనే మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో 12,753 గ్రామ పంచాయతీలు ఉండగా ఎస్సీలకు 17శాతం, ఎస్టీలకు 10శాతం, బీసీలకు 28శాతం మాత్రమే కేటాయించారని అన్నారు. అలెక్కన చూసిన బీసీలకు సుమారు 8వేల గ్రామ పంచాయతీలు కేటాయించాల్సి ఉండగా కేవలం 2116 గ్రామ పంచాయతీలను మాత్రమే కేటాయించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సక్రమంగా ఎక్కడ అమలవుతున్నాయో చేపించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిపించుకోవడం కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక సైనికుడిలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో బి ఆర్ఎ ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురుష్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ళ జయబాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, యల్లబోయిన లింగయ్య, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ,నాయకులు కే. ఎల్. ఎన్ రెడ్డి, రాములు, ఇనపాల పిచ్చిరెడ్డి, సుదర్శన్, శ్రీరామ్మూర్తి, సైదిరెడ్డి, శ్రీను, జెట్టి వెంకన్న, కొణతంలబ్బిరెడ్డి, ఇంజమూరు రాజేశ్ తదితరుల ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పై భగ్గుమన్న గిరిజన తండా



**పాలకవీడు,నవంబర్,02, ప్రభాతవార్త**

పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఎస్టీ రిజర్వేషన్ వచ్చింది ఈ గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 400, ఓట్లు ఉన్న కొత్తతండా ఉంది ఈ తండా మొత్తం గిరిజనులే కానీ మాకు సర్పంచ్ అభ్యర్థి ఇవ్వమని అడిగితే ఇవ్వలేదు మాకు అన్యాయం జరిగింది అని అందుకే తండాలో ఉన్న అన్ని కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో లో చేరడం జరిగింది అని తండా వాసులు అన్నారు. గెలిచిన వంద రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తానని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్న కనీసం 6 గ్యారంటీలని పట్టించుకోని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని బిఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు...మండలం జాన్ పహాడ్ గ్రామం(కొత్త తాండా) నుండి కాంగ్రెస్ పార్టీ చెందిన సుమారుగా 150 కుటుంబాలు భారీ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంజిరెడ్డి ఆధ్వర్యంలో, నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓడితేనే ఆరుగారంటీలు అమలు అవుతాయని.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టిందని.ఎక్కడ వారికి సర్పంచ్ అభ్యర్థులు కూడా దొరకడం లేదని ఎన్నడూ లేని విధంగా సీఎం స్థాయి వ్యక్తి కూడా సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారం చేయడం దిగజారుడు రాజకీయమని.ఓటమి భయంతోనే సీఎంతో సహా మంత్రులు అందరూ కూడా గ్రామాల్లో బెదిరింపులకు పాల్పడుతూ రాజకీయాలు చేస్తున్నారని,యూరియా కోసం రైతులు ఆరి గోస పడుతుంటే గాలి మోటర్ లో చెక్కర్లు కొడుతూ ప్రజలను పట్టించుకోవడంలేదని అన్నారు.తుఫాన్ సందర్భంగా రైతుల పొలం నష్టం జరిగితే కూడా కనీసం ఇప్పటి వరకు కూడా వారికి సహాయాన్ని అందించని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాటం చేస్తూ రావాల్సిన నిధులను సక్రమంగా తీసుకువస్తారని తెలిపారు.జానపహాడ్ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా రామావత్ లక్ష్మీ శంకర్ నాయక్ ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో.మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కావూరి వెంకటేశ్వర్లు, మండల అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు నాగేళ్ల సైదులు, మాజీ మార్కెట్ డైరక్టర్ దైద సైదులు, షోషల్ మీడియా అధ్యక్షులు షేక్ మహబూబ్ అలీ,మండల మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, మండల నాయకులు షేక్ బాబు,బొడ్డుపల్లి భార్గవ్, ఉబ్బపల్లి కిరణ్, రామావత్ రామారావు, షేక్ నజీర్, షేక్ పిర్సబ్, అరిగేల రాజీవ్, అరిగేల,అశోక్, దైద అనిల్, వక్కవంతుల మారయ్య, నాగేళ్ల ఆంజనేయులు, రామకృష్ణ, సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## హనుమాచాలీసా పారాయణములు

**మేళ్ళచెరువు డిసెంబర్2ప్రభాతవార్త:**



స్థానికశ్రీపంచముఖఆంజనేయస్వామి, శ్రీగోదాభూలీల సమేత వెంకటేశ్వర స్వామి, శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి, ప్రియానగర్కాలనీలో గల శ్రీకోదండరామస్వామి ఆలయాలలో మంగళవారం సంధర్భముగా హనుమాచాలీసా పారాయణములు తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామస్వరణ భజనలు, గుడిసేవలు, విశేషఅర్చణలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నళ్ళన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజ్ వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవనకుమారాచార్యులు మరియు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శతఘటాభిషేకములు



**మేళ్ళచెర్వు నవంబర్ 12 ప్రభాత వా ర్త**

స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీగణపతి ఆలయాలలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో బుధవారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా శతఘటాభిషేకములు మంగళ హారతులు, దీప ప్రార్థనలు గోమాతకు పూజలు, దైవ నామ స్మరణ భజనలు, ఆకాశదీపోత్సవములు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి : నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.




## హుండీ ఆదాయం లెక్కింపు

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ పట్టణంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానము లో కార్తీక మాసంలో భక్తుల ద్వారా హుండీలో వచ్చిన కానుకలను తెరిచి మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది నిర్వాహకులు లెక్కించారు. ఈ సందర్భంగా రూ. 75,958 లు ఆదాయము సమకూరినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఈ హుండీ ద్వారా వచ్చిన కానుకలు ఒక నెల 15 రోజులవని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నం సురేష్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, పసునూరి శ్రీనివాస్, పొనుగుపాటిటి అశోక్, బలుపునూరి క్రాంతి రెడ్డి, పారేపల్లి సత్యనారాయణ, అర్చకులు శ్రీనివాస్శర్మ లు పాల్గొన్నారు.

## లౌకిక ప్రజాస్వామ్య వాదులతో ముందుకు



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

దేశంలో లౌకిక, ప్రజాస్వామ్య శక్తులతో ముందుకు వెళ్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య పార్టీ కార్యకర్తల సమావే శంలో ఆయన పాల్గొని మాట్లా డుతూ జిల్లాలో ప్రస్తుతం జరుగు తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ మరి కొన్ని కొన్నిచోట్ల ప్రజాతంత్ర శక్తులతో కలిసి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గ్రామాల్లో సేవ చేసే నాయకులను గుర్తించి పార్టీ వార్డు, సర్పంచ్ అభ్యర్థులు గా పోటీ చేయిస్తా మని తెలిపారు. గ్రామీణ ప్రాంతా ల ప్రజల సమస్యలను పరిష్క రించే, సేవ చేసే నాయకులకు ఓట్లు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం, భూక్య పాండు నాయక్, పోసనబోయిన హుస్సేన్ మాలో తు బాలు నాయక్ తదితర పార్టీ నాయకులు ఉన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

**నేరేడుచర్ల నవంబర్ 2 ప్రభాతవార్త**



తాను మరణించిన మరో ఇరువురికి కంటి చూపు కల్పించవచ్చనె లక్ష్యంతో నేరేడుచర్లలో నల్లమల్ల ఆది శేషగిరిరావు భార్య వనజ మంగళవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందగా కుటుంబ సభ్యుల అంగీకారంతోస్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం చేశారు, వాసవి క్లబ్ జిల్లా చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు సమాచారం మేరకు కుటుంబ సభ్యులు శేషగిరి, వెంకటేష్ ,అపర్ణలఅంగీకారంతోడైమండ్ నిధి నుండి ఐ యన్ చైర్మన్ రమేశ్ నేత్రాలను సేకరించారు.ఈ కార్యక్రమం లో వనితక్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్ వుటుకురి నటరాజు ఉప్పల పుల్లయ్య తాళ్లురి శ్రీను జులురి అశోక్ నిలా రాంముర్తి తడకమళ్ల పరమేశం, నాగరాజు తేజస్వి లు పాల్గొన్నారు, వనజ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులను అభినందించారు

## . ఏకగ్రీవంగా ఎన్నిక కానున్న రాంజీ నాయక్.

**రాజాపేట, డిసెంబర్ 2 ప్రభాతవా**



రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామ సర్పంచి పదవి ఏకగ్రీవం కానుంది. మంగళవారం పోటీలో ఉన్న రవీందర్ నాయక్ నామినేషన్ ని ఉపసంహరించుకోగా బరిలో ఉన్న మిగిలిన ఒకే వ్యక్తి రాంజీ నాయక్ సర్పంచ్ గా ఎగగ్రీవం అయినట్లు బుధవారం ఎన్నికల నామినేషన్ల స్వీకరణ అధికారి ప్రకటించనున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాంజీ నాయక్ ఏకగ్రీవంగా సర్పంచ్ ఎంపిక కావడంతో మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఒక సర్పంచ్ స్థానం దక్కగా అంతకుముందు మొల్ల గూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలరాజ్ రెడ్డి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. దీంతో మండలంలో ఇప్పటివరకు రెండు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా ఒకటి కాంగ్రెస్ మరొకటి బిఆర్ఎస్ పార్టీలకు దక్కాయి.

## ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలని పాటించాలి....



**˜నేరేడుచర్ల డిసెంబర్ 2 ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ ఎన్నికల నియామలని పాటించాలని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు ఆయన మంగళవారం రాత్రి నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలపై పోలీస్ కళాబృందం చే నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తగాదాలు పెట్టుకుంటే భవిష్యత్తులో సమస్యలు వస్తాయని తెలిపారు ,గ్రామాలు ఎన్నికల విషయంలో మంచి చరిత్రను కలిగి ఉండాలని సూచించారు. ప్రలోభాలకు గురి కావొద్దని అన్నారు. సోషల్ మీడియాలో ఇతర వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు గానీ అనుచిత పోస్టులు గాని చేయవద్దని కోరారు. ఎన్నికల సమయంలో గ్రామంలో శాంతిభద్రతులకు విగాథం కలిగించకుండా ఎన్నికల నియమావళికి లోబడి ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలని కోరారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం కలిగి ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, నరసింహ, ముత్యాలు, పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి నాగార్జున, కృష్ణ, గురులింగం సత్యం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాజన్నకు జై అంటున్న జనం...

**నియోజకవర్గంలో మద్యాహ్నం ఒంటిగంట తరువాతే మద్యం అమ్మకాలు**

**సాయంత్రం 6 తరువాతనే పర్మిట్ రూంలు**

**ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆదేశాలు అమలు**

**చండూరు, 2డిసెంబర్, ప్రభాతవార్త:**

ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చిన్నాభిన్నం చేస్తున్న మద్యం, అధిక తాగుడుకు కళ్లెం వేయడానికి, మద్యాన్ని నియంత్రించాలనే ఉద్దేశంతో



వైన్స్ ల గురించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీసుకున్న కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. మద్యం షాపుల యజమానులు ఎమ్మెల్యే ఆదేశాలమేరకు నేటినుండి కొత్త నిబంధనలు పాటిస్తున్నారు. మద్యాహ్నం ఒంటిగంట తరువతే వైన్స్‌లను ఓపెన్ చేయనున్నారు. సాయంత్రం 6గంటల తరువాతే పర్మిట్ రూంలను అనుమతించ నున్నారు .తాగుడుకు బానిసై ఎవరూ చనిపోవద్దన్నదే తన ఆశయంగా మద్యం షాపులకు సమయపాలన ఇస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని నిత్యం ప్రజల గురించి ఆలోచించే మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మద్యం షాపులకు కొత్తగా టెండర్లు వేసే సందర్భంలోనే నియోజకవర్గవ్యాప్తంగా మద్యం షాపులు దక్కించుకునే యజ మానులకు పలు సూ చనలు చేశారు. బెల్టు షాపులను నిర్వహించవద్దని, సిండికేట్ అవ్వవద్దని, ఊరి బయటే మద్యం విక్రయాలు జరపాలని, పర్మిట్ రూంలకు అనుమతించవద్దని అన్నారు. మద్యం షాపుల యజమా నులు అందిస్తున్న తోడ్పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శప్రాయయంగా మారనుంది.

## నేటినుంచి నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**మోటకొండూర్, డిసెంబర్ 02 ప్రభాతవార్త :**

నేటి నుంచి మూడో విడత నామినేషన్ల ప్రక్రియకు మోటకొం దూర్ మండలంలోని అన్ని ఏర్పా ట్లు పూర్తి చేశామని ఎం పీ డీ వో ఇందిర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామపంచాయతీలకు గాను ఆరు క్లస్టర్లను విభజించడం జరిగిందని అందులో భాగంగా మోటకొండూర్, కాటాపల్లి, చాడ, అమ్మనబోలు, మాటూరు, చందపల్లి, గ్రామాలను క్లస్టర్లుగా విభజించడం జరిగిందని తెలిపారు గురువారం ఉదయం 10.30 నిమిషాలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అవుతుందని, అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే స్వీకరణ కేంద్రంలోకి అనుమతి స్తారని ఆమె తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు



**తుర్కపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు నవంబర్ 30వ తేదీన యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో జిల్లాస్థాయి కబడ్డీ జూనియర్ సెలక్షన్స్ గర్ల్స్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మోడల్ స్కూల్ కళాశాలకు చెందిన సెకండ్ ఇయర్ సిఇసి విద్యార్థులు ఆకుల పూజ, ఎయ్యాముల అంజలి, గుండెబోయిన భార్గవి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 2,3,4 తేదీల్లో నల్లగొండ జిల్లాలోని హాలియా మండలంలో జరుగు తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు

## మార్త సిద్దమ్మ జీవన సాఫల్య పురస్కార మహోత్సవం



**రాజాపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

రాజాపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కులానికి చెందిన మార్త కుటుంబం ఒక విశేషమైన ప్రత్యేక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అందరికీ ఆదర్శంగా నిలువనున్నారు. జీవన సాఫల్య పురస్కార మహోత్సవం పేరుతో మార్త వాసుదేవ్ భార్య మార్త సిద్ధమ 75వ పుట్టినరోజు వేడుకలను ఈనెల 7వ, తేదీన ఘనంగా జరుపనున్నారు. మార్త వాసుదేవ సిద్ధమ్మ ల కుమారులు మార్త వెంకటేష్ జగదీశ్వర్ లో ఈ మహోన్నత కార్యక్రమానికి పూనుకున్నారు. తమ మాతృమూర్తి సిద్ధమ్మ పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటూ తమ మనసులోని భావాలను తెలియజేసే విధంగా కార్యక్రమాలను చేపడుతున్నారు. అందుకోసం గత నెల రోజుల నుండి నిర్విరామ కృషి చేసి విశేష కార్యక్రమ విజయవంతం కోసం ప్రణాళికలు రూపొందించుకున్నారు. అందుకు ప్రత్యేక వీడియోలను రూపొందించారు. కార్యక్రమం రోజు అట్టి వినూత్న, మనసుకు హత్తుకునే వీడియోలను ఆవిష్కరించనున్నారు. జన్మనిచ్చిన అమ్మానాన్నల ప్రాముఖ్యతను భవిష్యత్తు తరాలకు ప్రస్తుత తరానికి తెలియజేయాలని జీవన విధానంలో తమకు సహకరించి ప్రోత్సహించిన వారిని గుర్తు చేసి గౌరవించాలని, రైతుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ పలువురిని సత్కరించేందుకు, వీర సైనికులను ప్రత్యేక జ్ఞాపకతో గౌరవించడం తల్లిదండ్రులను గౌరవిస్తున్న వారిని గుర్తించడం లాంటి కార్యక్రమాలను మార్త కుటుంబం చేపడుతున్నారు. అందుకోసం ఈనెల ఏడవ తేదీ ఆదివారం రాజపేటలోని ఎన్కె కన్వెన్షన్ హాల్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యక్రమాలను చేపట్టనున్నారు. అంతేకాకుండా సుమారు 1500 మంది ప్రజలను రైతులను ప్రముఖులను కుటుంబ సభ్యులను ఆప్తులను బంధువులను ఆహ్వానించి భోజన ఏర్పాట్లు చేస్తున్నారు.




## ఎన్నికలు సజావుగా జరిగేలా అందరూ కృషి చేయాలి



**మోటకొండూర్, డిసెంబర్ 02 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు సజావుగా జరిగేలా అందరూ తమ వంతుబాధ్యత వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు తెలిపారు. మంగ ళవారం గ్రామపంచాయతీ ఎన్నికల మూడ వ విడత నేటి నుంచి నామినేషన్ల సందర్భంగా మోటకొండూర్ మం డల కేంద్రంలోని మండల ప్రజా పరి షత్ కార్యాలయంను ఆయన సందర్శించి ఈ సందర్భంగాఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనం తరం రిటర్నింగ్ అధికారులతో, మాస్టర్ ట్రేనర్లు, సిబ్బందితో పంచా యతీ కార్యదర్శులతో ఎన్నికల సామాగ్రి విషయంలో సూచనలు, సలహాలు చేశారు. నామినేషన్ల అన్ని విధాల బాధ్యత వహించి గ్రామపంచాయతీ ఎన్ని కల్లో ప్రతి విషయము సజావుగా జరగాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఈ కార్యక్రమంలో ట్రైనీ ఆర్డీవో సాత్విక్ నాయక్, ఎం పీ డీ వో ఇందిరా, సబ్ రిజిస్టర్ తాసిల్దార్ నాగదివ్య, ఎస్సై అశోక్, ఎం పీ వో చంద్రశేఖర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, రాజగో పాల్, శ్రీనివాసాచార్యులు, బాలగం గాధర్ రెడ్డి, జ్యోతి, శ్రీకాంత్ రెడ్డి, గఫార్, మాస్టర్ ట్రైనర్లు శ్రవణ్ కుమార్, ఉమా శేఖర్, గ్రామపం చాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవం దిశగా భైరాం నగర్ సర్పంచ్ పదవి

**ఆలేరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**



ఆలేరు మండలంలో నూతనంగా ఏర్పాటైన భైరాం నగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి ఏకగ్రీవం కానుంది. కంపరాజు వెంకటేశ్వరరాజు ఏకగ్రీవంకై మార్గం సుగమమైంది . భైరాం నగర్ పంచాయతీ పరిధిలో భైరాం నగర్ తో పాటు రాజనగరం అవాసం ఉండగా మొత్తం 500 మంది ఓటర్లు ఉన్నారు. భైరాం నగర్ నుంచి తెరాస అభ్యర్థి నంద మహేందర్, రాజనగరం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్వరరాజు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే రెండు గ్రామాల పెద్దలు కలిసి ఏకగ్రీవానికి కృషి చేయడంతో చర్చలు సఫలమయ్యాయి. చివరికి వెంకటేశ్వరరాజును ఏకగ్రీవ సర్పంచ్‌గా ఏకమత్యంతో ఎన్నుకున్నారు. మూడవ తేదీ ఉపసంహరణ అనంతరం అధికారికంగా వెంకటేశ్వరరాజు సర్పంచ్ గా ప్రకటించబడతాడు. ఈ సందర్భంగా కంపరాజు వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ, నూతన గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## ఆంజనేయ స్వామికి ఆకు పూజ.

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం క్షేత్ర పాలకుడైన ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఇట్టి ఆకు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనియున్నారు.

# మద్యం సీసాలు పంట పొలాల్లో వేయ్యొద్దు



రైతులకు,
గాయాలు అవుతాయి.
బహిరంగంగా మద్యం తాగడం నేరం,
కఠిన చర్యలు తప్పవు.
ప్రతిఒక్కరు,బాధ్యతగాఉండాలి
.కె. నరసింహ , ఎస్పి

సూర్యాపేట, డిసెంబర్02, ప్రభాతవార్త: మద్యం తాగి కాళీ సీసాలు కాలువలు, పంట పొలాల్లో వేయడం వల్ల పొలం పనులు, మందు వేసే సమయాల్లో వెళ్తున్న రైతన్నలకు, కూలీలకు గాయాలు అవుతున్నాయని దీనిపై చాలా వినుతులు వస్తున్నాయి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగా మద్యం సేవిస్తూ కల్వర్టు లు, పంట పొలాల్లో కాళీ మద్యం సీసాలు పడవేయడం మంచి పౌరుల లక్షణం కాదు అని సూచించారు. కొన్ని సందర్భాల్లో పాఠశాలల్లో కూడా కాళీ మద్యం సీసాలు వేస్తున్న సంఘటనలు పోలీసు దృష్టికి వస్తున్నాయి అని తెలిపినారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలి అన్నారు. పంట పొలాల్లో గాజు సీసాలు వేయ్యొద్దు అని ఎస్పి విజ్ఞప్తి చేశారు. బహిరంగంగా మద్యం తగేవారి వల్ల వచ్చిపోయే మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతారు అన్నారు. బహిరంగంగా మద్యం తాగడం నేరం, బహిరంగ మద్యం తాగే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది అన్నారు. నిర్మానుష ప్రాంతాలు, క్రీడా మైదానాలు, కాళీ ఇంటి స్థలాలు, కాలువ గట్ల వద్ద పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.

## పిఓ లకు ఎన్నికలపై అవగాహన

తిరుమలగిరి డిసెంబర్ 2 ప్రభాతవార్త

గ్రామ పంచాయితీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని , ఇందుకోసం నియమావళిని అవగాహన చేసుకుని ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో లాజర్ తెలిపినారు. మంగళవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్ లో ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నికలు జరిగే సమయంలో ప్రతి ఒక్కరూ అలాంటిగా ఉండి ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవకతవకులు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ



కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్ , మాస్టర్ ట్రైనర్లు కె. అశోక్ రెడ్డి , పి సైదులు , కె సత్యనారాయణ రెడ్డి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విహార-విజ్ఞాన-ఆధ్యాత్మిక ఘనిగా మన సూర్య క్షేత్రం

జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)

ఃఓం నమో భగవతే సూర్యాయ నమః !! అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామికి నమస్కారం" శ్లోకంతో సూర్యాపేట జిల్లాలోని హ్యాపీ మేడిన్ ప్లే స్కూల్ విద్యార్థులు ఈరోజు ప్రఖ్యాత సూర్య నారాయణ స్వామి క్షేత్రంను సందర్శించారు. దక్షి ణ భారతదేశంలో అరుదైన ఈ సూర్యక్షేత్ర దర్శనం ద్వారా చిన్నారులు ఆధ్యాత్మికత, సాంప్రదాయ విశ్వాసాలు, సంస్కృతిక వారసత్వం గురించి ప్రత్యక్ష అనుభవం పొందే అవకాశం లభించింది. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారా రజిత జనార్దన్, గణపురం నరేష్, ఇంద్రారెడ్డి భీం పాండే, అంకిత్ పాండే పాల్గొని విద్యార్థులకు ఆలయ చరిత్ర, సూర్య నారాయణుని ఆరాధనా విధానం, జ్యోతిష్య పరమైన ప్రాముఖ్యతను వివరించారు. స్కూల్ టీచర్లలో



విజయలక్ష్మి ్మ, మహిపాల్ రెడ్డి, ప్రసన్న, స్వాతి, నవ్య, సంధ్య విద్యార్థులను తోడుగా తీసుకువెళ్లారు. విద్యార్థులు దేవాలయ ప్రాంగణంలో సంబరంగా గడిపి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్శన ద్వారా సంస్కృతి-పారంపర్యం, ధార్మిక అవగాహన, పర్యాటక విలువ పై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష ్యమని నిర్వాహకులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

తుంగతుర్తి. డిసెంబర్ 2. (ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నుకున్న సర్పంచ్ అభ్యర్థులను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దామన్న నివాసములో కార్యకర్తలతో కలిసి సర్పంచులను వార్డు మెంబర్లను ఎన్నుకోవటానికి కృషి చేయాలని మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల. రేవంత్ రెడ్డి సహకారంతో నేడు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి. సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ స్థానాలు గెలవన్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల్లో సర్పంచులు, ఎన్నిక కోసం కార్యకర్తలు నాయకులు ఐకమత్యంతో



పని చేయాలని పిలుపునిచ్చారు. నాగారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చిప్పలపల్లి మధును బలపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారు యాదవ రెడ్డి, జాజుల వీరయ్య, అరుణ్ కుమార్ ,సంకినేని గోవర్ధన్ రావు, మేనేని మాధవరావు, ,పెద్ద బోయిన అజయ్, దశరథ, రాంబాబు యాదవ్, అనిల్ కుమార్ కొండరాజు పాల్గొన్నారు.

## 7న జరిగే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు

.సూర్యాపేట టౌన్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:

ట్రస్ట్, ఐఎంఏ సంయుక్తంగా ఈనెల 7వ తేదీన జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో వినూత్న సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ యందు నిర్వహించే ఉచిత న్యూరో, గ్యాస్ట్రో స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని అనేక రుగ్మతలతో బాధపడుతున్న పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ కోరారు. జిల్లా కేంద్రంలో మంగళవారం వినూత్న హాస్పిటల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో 30 ఏళ్లలో 300కు పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని అదే తరహాలో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడేలా నిర్వహించే ఈ శిబిరానికి ఈనెల 5, 6 తేదీలలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మలబద్ధకం, నరాల బలహీనత, రక్తహీనత, కామెర్లు, ఉదరకోశం, వివిధ వ్యాధులతో బాధపడే వారికి వేల రూపాయల ఖర్చు అయ్యే వివిధ రకాల స్కానింగ్ లు ఉచితంగా చేయబడునని తెలిపారు. త్వరలో క్యాన్సర్ రాకుండా ఉండేందుకు క్యాన్సర్ డిటెక్షన్ క్యాంప్ ను కూడా 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు గర్భకోశ వ్యాధులు రాకుండా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్ దాండ్గే, కార్యదర్శి డాక్టర్ రమేష్ నాయక్, ఐఎంఏ ట్రస్టు కార్యదర్శి డాక్టర్ రామకృష్ణ, వినూత్న హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రిజ్వాన్ మహమ్మద్, డాక్టర్ వి.ఉదయ్, హాస్పిటల్ మేనేజ్మెంట్ మధుకర్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



## పిఓ లకి ట్రైనింగ్ నిర్వహణ.



.నూతనకల్.. డిసెంబర్ 02 ప్రభాతవార్త.

.ఈనెల 11న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పిఓ లకి మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ట్రైనర్ ఆఫ్ ట్రైనర్స్ తో ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సునీత, తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల విద్యాధికారి రాములు నాయక్, ట్రైనర్స్ ఉప్పు నాగయ్య, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జెండాలో అందరివాడు

జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 2 (ప్రభాత వార్త):



విజ్జజాన్న ప్రకటించింది. ఈ మేరకు ఎమ్మెల్యే మందుల సామెల్, పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయం మేరకు విద్యాసాగర్‌ను అభ్యర్థిగా నిలపడం జరిగింది. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పథకాలు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలను తెలియజేస్తూ సర్వే చేసి, ప్రతి వార్డులో గెలుపు సాధించాలి" అని సూచించారు. సర్పంచ్ అభ్యర్థి విద్యాసాగర్మాట్లాడుతూ,"అర్వపల్లికి అభివృద్ధి, పారదర్శక పాలన అందించడమే నా లక్ష ్యం. పార్టీ నమ్మకానికి, కార్యకర్తల విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు, జిల్లా నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి, భైరబోయిన మహారాజ్, మామిడి శ్రీను, సాయిని మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రాంబాబు, కుంభం సత్తయ్య, మధు చారి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనపేరుతో ప్రజాధనం లూటి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తుంగతుర్తి. డిసెంబర్ 2. (ప్రభాతవార్త)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని లూటి చేస్తుందనీ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు . మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేని ప్రభుత్వం ప్రజా పాలన అంటు కార్యక్రమం నిర్వహించడం సిగ్గు చేటు అని అన్నారు. అరుగ్యారంటీలా పేరుతో ప్రజలను మోసం చేసి రెండేండ్లు గా అన్ని వర్గాలను మోసం చేసిన ప్రభుత్వం స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో మరోసారి ఓట్లు దండుకోవాలనే తలంపుతో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు. వృద్ధాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్, మహిళలకు 2500 ఆర్థికసాయం, మొదలగు ఏ ఒక్క పథకాన్ని కూడా ప్రజలకు అందించలేదనీ అన్నారు. కనీసం రైతులకు ఖరీఫ్ లో యూరియా సక్రమంగా అందించలేని మీరు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం ప్రజలను వంచించడమే అని అన్నారు. బీసీ లకు 42!!శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి మోసం చేసి చివరకి పార్టీ పరంగా ఇస్తానని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని సర్పంచ్ ఎన్నికల్లో బొంద పెట్టి పది సంవత్సరాలు రాష్ట్రం లో స్వర్ణయుగం సాధించిన కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కిశోర్ అన్న ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ బల పరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్ సైడ్ వ్యాపారులను క్రమబద్ధీకరించాలి

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్



నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ నుండి అమనబోలు చౌరస్తా వరకు వెళ్లే దారిలో చిరు వ్యాపారస్తులు రోడ్ల రోడ్ల పక్కనే స్టాల్స్ ఏర్పాటు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేసుకుంటూ ఉండడంతో వినియోగదారులు తమ కావాల్సిన వస్తువులను కొనుక్కోవడానికి చేరి మరి ఎక్కడ స్థలం లేక రోడ్డుపైనే ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయడం వల్ల బస్సులకు ఇతర వాహనాలకు రోడ్డుపైన సరిపోను స్థలం లేక ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయని ఆరోపించారు నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. టీజీ లింగం గౌడ్. ఇటీవల జరుగుతున్న వరుస ప్రమాదాలపై ఆయన స్పందిస్తూ నార్కట్పల్లిలో యువత చనిపోవడానికి రోడ్ సైడ్ వ్యాపారులు ముఖ్య కారణం అవుతున్నారని,రోడ్డు సైడ్ వ్యాపారులు ఇష్టానుసారంగారోడ్డుపైన వ్యాపారం చేసుకుంటుంటే ప్రజలకు వేరే అవకాశం లేక ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేసి కూరగాయలు,పండ్లు వివిధ సరుకులు కొనడానికి వెళుతూ ఉండడంతోఅన్యాయంగా రోడ్డు ప్రమాదాలకు గురై అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు.ఇప్పటికైనా ఖినిద్ర లేవాలిఖి, గ్రామపంచాయతీ , ఎమ్మార్వో ఎంపీడీవో ఆర్డిఓ, మరియు పోలీసు అధికారులు. ఇట్టి విషయంపై కలెక్టర్ కు, రహదారి శాఖ వారికి త్వరలో విజ్ఞప్తి చేస్తామని అన్నారు. అదేవిధంగా ఖిరోడ్ సైడ్ వ్యాపారులకుఖి ను ఉద్దేశించి మాట్లాడుతూ త దగ్గరకు వచ్చే కస్టమర్లను దూరంగా పార్కింగ్ చేసుకోమని చెప్పాలనిమరియు తమకు పక్కా రైతు బజారులాంటి వసతి కల్పించాలని పాలకవర్గానికి విజ్ఞప్తి చేసి ప్రమాదాలు జరగకుండా నిరోధించడానికి ప్రయత్నించాలని కోరారు.

## విధుల నుండి తొలగించాలి

. నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 02



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం లో బీటెక్ కాలేజ్ ప్రొఫెసర్ దుర్గాప్రసాద్ విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేసుకుని దుర్వినియోగం చేసినాడని, అతనిని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని అలాగే ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కర్రెం రవికుమార్ , గౌతమ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## బయో మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన ఎమ్మెల్యే,నాగరాజు,మేయర్ సుధారాణి

కాజీపేట్ డిసెంబర్2(ప్రభాతవార్త)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ రాంపూర్ మున్సిపల్ డంపింగ్ యాడ్ సమీపంలో నూతనంగా బయో మైనింగ్ ప్రాజెక్టును మేయర్,గుండు.సుధారాణి,కమిషనర్,చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి,కే.ఆర్.నాగరాజు ప్రారంభించారు.త్వరలోనే మడికొండ డంపింగ్ యార్డ్ సమస్య శాశ్వతంగా,పరిష్కరించబడుతుందని,ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డంపింగ్ యార్డ్ సమస్యపై సీఎం తో మాట్లాడాను,డంపింగ్ యార్డ్ వల్ల ఫామ్ అయ్యే ఫాగ్ తో ప్రమాదాలు,జరుగుతున్నాయని,డంపింగ్ యార్డ్ సమస్య గుది బండగా మారిందని, త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాల అభివృద్ధికి 1/3 నిధులు కేటాయించాలని,విలీన గ్రామాలు వేగంగా వ్యాప్తి అవుతూ అభివృద్ధి చెందుతున్నాయని, విలీన గ్రామాల నుండి అధికంగా రెవెన్యూ, క్యాంపు డ్యూటీ మున్సిపల్ కార్పొరేషన్ కు వస్తుందని, వెళ్లిన గ్రామాల అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తే ఊరుకోనని, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు

## సమస్యాత్మక గ్రామాలలో ప్రజలకు అవగాహన

మాడుగులపల్లి, డిసెంబర్ 02ప్రభాత వార్త



స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, మండలంలోని సమస్యాత్మక గ్రామలలో రూరల్ సీ ఐ ఎన్ డి ప్రసాద్ ఆధ్వర్యంలో, మాడుగులపల్లి పోలీసులు మండలంలోని, చిన్న గూడెం, గంధ్రవాని గూడెం, తోపుచర్ల గ్రామాల ప్రజలకు మంగళవారం అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ క్రిష్ణయ్య మాట్లాడుతూ ఎన్నికలు ముగిసే వరకు, గ్రామాలలో ఎవరు, రెచ్చ గొట్టే వ్యాఖ్యలు చేయవద్దని, సోషల్ మీడియాలో ఇతరులను, ఇతర పార్టీలను కించపరిచే, వివాదాస్పద వ్యాఖ్యలు, పోస్టులు పెట్టవద్దని, ఎన్నికల నియమావాళికి విరుద్ధంగా ఎవరు వెళ్లిన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ప్రజలకు తెలిపారు.

## ఉన్న ఆస్తినీ మించి అక్రమంగా ఆస్తి సంపాదించిన ఆ ఆస్తినీ గ్రామపంచాయతీ జప్తి చేసుకోవచ్చు

తుంగతుర్తి . డిసెంబర్ 2.(ప్రభాతవార్త)



జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండల పరిధిలోని గుడి తండ గ్రామానికి చెందిన గుగులోతు జైపాల్ నాయక్ వినూతన ఆలోచనతో ప్రజల ముందుకు వెళుతున్నాడు. తనను గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే ఈ గ్రామానికి సేవకుడిగా పని చేస్తానని అన్నారు. గ్రామంలో ఇప్పుడు తనకు ఉన్న ఆస్తి కన్నా ఒక్క రూపాయి అక్రమంగా ఎక్కువ సంపాదించిన అట్టి ఆస్తిని గ్రామపంచాయతీ జప్తి చేసుకోనీ ప్రజలకు పంచవచ్చునని గ్రామ ప్రజల ముందు బాండ్ పేపర్ ను వ్రాసి ప్రజలకు పంచుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నాడు. గ్రామంలో మంచి పనులు చేస్తూ అవినీతికి పాల్పడను అని, గ్రామ అభివృద్ధికి పాటుపడతానని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాడు.

## జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనా జానారెడ్డి

పెద్దవూర, డిసెంబర్ 2 ప్రభాతవార్త



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్. జనా రెడ్డి ఇటీవల నిర్వహించిన జాతీయ మహాసభల్లో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోబడ నందుకు తెలంగాణ ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. నవంబర్ 28, 29, 30 తేదీలలో డెహ్రాడూన్, ఉత్తరాఖండ్ లో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఏబీవీపీ 71వ జాతీయ మహాసభలు.. దేశం నలుమూలల నుంచి వేలాది మంది ప్రతినిధులు పాల్గొనగా అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో డా. ఎన్. జనా రెడ్డి జాతీయ కార్యవర్గ సభ్యులు గా ఎన్నిక కావడం తెలంగాణకు గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ప్రస్తుత , పూర్వ కార్యకర్తలు , మిత్రులు, డా. జనా రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన చిరుమర్తి మనోజ్

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 02



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని విజయవాడ తాడేపల్లి లోని తన నివాసంలో మర్యా దపూర్వకంగా కలిసార చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య కుమారుడు చిరుమర్తి మనోజ్.




## సాయిబాబా ఆలయంలో దత్త జయంతి వేడుకలు

తుంగతుర్తి . డిసెంబర్ 2 (ప్రభాతవార్త)

దేవుని గుట్ట తండా వద్ద ఉన్న సాయిబాబా ఆలయంలో ఈనెల 4 తేదీన దత్త జయంతి కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు ఆలయ ధర్మకర్త గుగులోతు బాలాజీ భారతి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల నాలుగో తేదీన ఆలయంలో ఉదయం ఐదు గంటలకు కాగడ హారతి , షిరిడి సాయిబాబా కు పంచామృతాల చే అభిషేకాలు ,గణపతి పూజ ,పుణ్యాహ వచనం ,లక్షీ ్మ గణపతి హోమం, దత్తాత్రేయ హోమం, పూర్ణాహుతి , అనంతరంఅన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ నరసింహారావు



తుంగతుర్తి . డిసెంబర్ 2. (ప్రభాతవార్త)

11వ తేదీన మండలంలో జరిగే 24 గ్రామ పంచాయతీల ఎన్నికల కు పోలింగ్ కేంద్రాలకు స్థలాల పరిశీలన చేస్తున్నట్లు సిఐ నరసింహారావు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అన్నారు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పోలింగ్ కేంద్ర నీపరిశీలించి మాట్లాడుతూ మండలంలో 24 గ్రామపంచాయతీలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి వాటిలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల రూములను పరిశీలించామని అన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు చేపడుతున్నామని తెలిపారు .ఆయనతోపాటు ఎస్సై రుద్ర క్రాంతికుమార్ ఉన్నారు.

## ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక పట్ల హర్షం

నూతనకల్.. డిసెంబర్ 02 ప్రభాతవార్త..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు నూతనకల్ మండల కమిటీ సభ్యులు తెలిపారు.నూతన అధ్యక్షులుగా బొల్లు రాంబాబు,ప్రధాన కార్యదర్శిగా దండ శ్యామ్ సుందర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా బందు కృష్ణయ్య లు ఎన్నికైనట్లు వారు తెలిపారు.ఈ ఎన్నిక పట్ల మండల శాఖ అధ్యక్షులు బి.మల్లయ్య, కార్యదర్శి ఎ.సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎ.నారాయణరెడ్డి,కోశాధికారి మహమ్మద్ ఇమామ్ అలి,తదితరులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు బందు కృష్ణయ్య మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారు తెలిపారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా:

మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త

దామరచర్ల మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని బంటు రేణుక పేర్కొన్నారు. మంగళవారం స్థానిక దామరచర్ల మండల కేంద్రంలో పార్టీ బలపరిచిన అభ్యర్థినిగా రేణుక నామినేషన్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# రాజపేట గురుకుల విద్యాలయంలో మితిమీరిన ర్యాగింగ్...

**జూనియర్ విద్యార్థిపై 20 మంది సీనియర్ల సామూహిక దాడి.**
**బాధిత విద్యార్థి కుటుంబ సభ్యులు బంధువుల ఆందోళన..**
**ఏడుగురు విద్యార్థులను సస్పెండ్ చేసిన ప్రిన్సిపల్...**
**అనుమతులు లేకున్నా విద్యార్థుల వద్ద సెల్ ఫోన్లు....**

. రాజాపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త :

రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో జూనియర్లపై సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ మితిమీరి పోయింది. జూనియర్ విద్యార్థి విద్యాలయానికి వైస్ కెప్టెన్ గా కొనసాగడం జీర్ణించుకోలేని ఇంటర్ విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థి ముస్తాల కౌశిక్ వర్ధన్ పై 20 మంది ఇంటర్ విద్యార్థులు అర్ధరాత్రి సమయంలో దాడి చేసి గాయపరచి అడ్డు వచ్చిన మరో







అయిదుగురిని కూడా కర్రలతో బ్యాట్లతో గాయపరిచిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రిన్సిపల్, ఉపాధ్యాయ సిబ్బంది ఈ సమస్యను బయటకు పొక్కకుండా దాచిపెట్టేఅందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. వివరాల్లోకి వెళితే మోటకొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన ముస్తాల లావణ్య సుదర్శన్ ల ఏకైక కుమారుడు ముస్తాల కౌశిక్ వర్ధన్ ఐదవ తరగతి నుండి రాజపేట గురుకుల పాఠశాలలోనే విద్యాభ్యాసం చేస్తున్నాడు. ప్రస్తుతం ఆయన పదవ తరగతి ఖిఖిఏఖిఖి సెక్షన్ లో విద్యార్థిగా ఉన్నాడు. గత నెల నవంబర్ 29వ, తేదీ శనివారం రాత్రి 11:30 సమయంలో ఇంటర్ విద్యార్థులు సుమారు 20 మంది కౌశిక్ వర్ధన్ నిద్రిస్తున్న 20 నెంబర్ గదిలోకి వెళ్లి బ్యాట్లు కర్రలతో దాడి చేస్తూ దూషించినట్లు చెప్పాడు. ఈ సంఘటనను సెల్ఫోన్లో కౌశిక్ వర్ధన్ స్నేహితుడు చిత్రీకరిస్తుండగా, గదిలోని లైట్లను ఆర్పి వేసి కౌశిక్ వర్ధన్ ను చితకబాదారు. కౌశిక్ వర్ధన్ ను కొట్టొద్దని తోటి పదవ తరగతి విద్యార్థులు చందు రాహుల్ అభివర్ధన్ అరుణ్ ఈశ్వర్ లను కూడా ఇంటర్ విద్యార్థులు విచక్షణారహితంగా కొట్టారు. దీంతో నాగార్జునసాగర్ కు చెందిన చందు రామన్నపేటకు చెందిన రాహుల్ లు తీవ్రంగా గాయపడడంతో భువనగిరి ఆసుపత్రికి తరలించారు. మిగిలిన విద్యార్థులను గురుకులంలోని ఆసుపత్రిలో చికిత్స చేసి మందులు ఇచ్చారు. సోషల్ మీడియాలో విద్యార్థి పై దాడి చేసిన వీడియోలను చూసిన కౌశిక్ వర్ధన్ తల్లిదండ్రులు బంధువులు మంగళవారం హుటాహుటిన రాజపేట గురుకుల పాఠశాలకు రావడంతో విషయం బయటపడింది. ప్రిన్సిపల్ సుధాకర్ ఉపాధ్యాయ సిబ్బందిని గాయాల పాలైన కౌశిక్ వర్ధన్ తల్లిదండ్రులు లావణ్య సుదర్శన్ బంధువులు కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల విద్యాలయంలో సుమారు రెండు గంటలకు పైగా తమ అక్కసు వెలగక్కుతూ తన ఏకైక కుమారుని చంపే ప్రయత్నం చేశారని రోధిస్తూ విలపించింది. వీపు ఛాతిపై ఉన్న గాయాలను చూపుతూ పరిస్థితికి కారణమైన ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ససేమిరా అంటూ కళాశాల ముందు ఆందోళన చేపట్టారు. సంఘటన జరిగి నాలుగు రోజులు కావస్తున్నప్పటికీ గోప్యంగా ఉంచడం వెనుక అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ పట్టించుకోకపోవడంతో గత కొంత కాలం నుండి విద్యార్థులు గుట్కాలు మద్యానికి సిగరెట్లకు బానిసలు అయ్యారని మరిన్ని చెడాలవాట్లు ఉన్నాయని కౌశిక్ వర్ధన్ తల్లిదండ్రులు ఆరోపించారు. తమ కుమారుని టి.సి ఇవ్వాలని పట్టు పట్టారు. వైస్ కెప్టెన్ గా చక్కటి బాధ్యతలు నిర్వర్తించడంతో సీనియర్లకు మింగుడు పడడం లేదని అందుకే తనను టార్గెట్ చేశారని కౌశిక్ వర్ధన్ చెప్పారు. 20 మందిపై కేసు నమోదు చేయాలని కౌశిక్ వర్ధన్ తరఫున కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపం, పట్టింపు లేని తనం ఉపాధ్యాయుల్లో కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని అన్నారు. ప్రాణాలు తీసినా ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ బాధ్యత వహించే పరిస్థితి లేదని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, తమకు న్యాయం జరగకపోతే ఆందోళన తీవ్రతరం చేయనున్నట్లు కౌశిక్ వర్ధన్ కుటుంబ సభ్యులు హెచ్చరించారు. ఈ విషయంపై ప్రిన్సిపల్ సుధాకర్ వివరణ ఇస్తూ గత నెల 29వ తేదీన రాత్రి జరిగిన సంఘటనపై రెండు రోజులుగా ప్రత్యేక సమావేశాలు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు పూర్వాపరాలు తెలుసుకొని బాధ్యులైన ఏడుగురు ఇంటర్ పదవ తరగతి విద్యార్థులపై సస్పెన్షన్ వేటు వేసినట్లు, నెల నాలుగవ తేదీన పేరెంట్స్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ ఇచ్చి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక పకడ్బందీ చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. పాఠశాలలో అనుమతి లేకుండా సెల్ ఫోన్లు ఉండడం, విద్యార్థులు విచ్చలవిడిగా బయట తిరగడం, క్రమశిక్షణ లోపించడం నిబంధనలకు విరుద్ధమైన అనేక పరిస్థితులు రాజపేట గురుకుల పాఠశాల కళాశాలలో నెలకొన్న పరిస్థితిపై తీవ్రమైన చర్చ విమర్శ జరుగుతుంది. గ్యాంగ్ రౌడీల తరహాలో అర్ధరాత్రి దాడులు బ్యాట్లు కర్రలు వాడడం లాంటి అనేక చర్యలు రాజపేట గురుకుల పాఠశాల కళాశాలలో నెలకొనడం పట్ల అనేక విషయాలు దాచిపెడుతున్నట్లు స్పష్టమవుతుంది. పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రక్షాళన చేపట్టాలని పలువురు డిమాండ్ చేశారు

# నామినేషన్ ల స్వీకరణ ప్రక్రియలో పొరపాట్లు లేకుండా చూడాలి

.చింతలపాలెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

:సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ల స్వీకరణ ప్రక్రియలో పొరపాట్లు జరగకుండా చూడాలని చింతలపాలెం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ లకు సంబందించిన ఎలక్షన్ మెటేరియల్ పంపిణీ చేశారు. 16 గ్రామ పంచాయితీల సర్పంచ్ ఎన్నికల నామినేషన్ లు నాలుగు క్లస్టర్ లలో 3 నుంచి 5 తారీకు వరకు స్వీకరించనున్నట్లు చెప్పారు. చింతలపాలెం ,యర్రగుంట తండా, కొత్తగూడెం, గుడి మల్కాపురం జిపి ల అభ్యర్థుల కు చింతలపాలెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో, దొండపాడు , గాంధీనగర్ తండా, వజినేపల్లి , పులిచింతల ప్రాజెక్టు కాలనీ జిపి ల అభ్యర్థులుకు దొండపాడు గ్రామ పంచాయితీ కార్యలయములో, తమ్మారం ,పీక్లానాయక్ తండా , అడ్లూరు, శోభనాద్రిగూడెం జిపిలకు తమ్మవరం గ్రామ పంచాయితీ కార్యలయములో, చింత్రియాల ,కిష్టాపురం ,నక్కగూడెం ,రెబల్లె జిపి లకు చింత్రియాల గ్రామపంచాయితీ కార్యాలయం లో నామినేషన్



లు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వి.వి.రామచందర్ రావు , తహశీల్దార్ టి.సురేందర్ రెడ్డి , ఎంపీవో యన్ .భూపాల్ రెడ్డి ఎస్ ఐ సందీప్ రెడ్డి , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు...

## రాజన్నకు జై అంటున్న జనం...

**నియోజకవర్గంలో మధ్యాహ్నం ఒంటిగంట తరువాతే మద్యం అమ్మకాలు**
**సాయంత్రం 6 తరువాతనే పర్మిట్ రూంలు**
**ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆదేశాలు అమలు**

చండూరు, 2డిసెంబర్, ప్రభాతవార్త:

ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చిన్నాభిన్నం చేస్తున్న మద్యం, అధిక తాగుడుకు కళ్లెం వేయడానికి, మద్యాన్ని నియంత్రించాలనే ఉద్దేశంతో వైన్స్ ల గురించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీసుకున్న కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. మద్యం షాపుల యజమా నులు ఎమ్మెల్యే ఆదేశాలమేరకు నేటినుండి కొత్త నిబంధనలు పాటిస్తున్నారు. మద్యాహ్నం ఒంట ిగంట తరువతే వైన్స్‌లను ఓపెన్ చేయనున్నారు. సాయంత్రం 6గంటల తరువాతే పర్మిట్ రూంలను అనుమతించ నున్నారు .తాగుడుకు బానిసై ఎవరూ చనిపోవద్దన్నదే తన ఆశయంగా మద్యం షాపులకు సమయపాలన ఇస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని నిత్యం ప్రజల గురించి ఆలోచించే మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మద్యం షాపులకు కొత్తగా టెండర్లు వేసే సందర్భంలోనే నియోజకవర్గవ్యాప్తంగా మద్యం షాపులు దక్కించుకునే యజ మానులకు పలు సూ చనలు చేశారు. బెల్టు షాపులను నిర్వహిం చవద్దని, సిండికేట్



అవ్వవద్దని, ఊరి బయటే మద్యం విక్రయాలు జరపాలని, పర్మిట్ రూంలకు అనుమతించవద్దని అన్నారు. మద్యం షాపుల యజమా నులు అందిస్తున్న తోడ్పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శప్రాయయంగా మారనుంది.

## శ్రీస్వయంభు ఆలయమునకు 2లక్షల 30వేల 54 రూపాయలు హుండీ రాబడి

మేళ్ళచెరువు డిసెంబర్2ప్రభాతవార్త:

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయములో మంగళవారం కానుకల హుండీలను లెక్కింపుచేయగా 2లక్షల 30వేల 54రూపాయలు రాబడి వచ్చింది. ఈ సంధర్భముగా శ్రీస్వయంభుశివలింగమునకు ప్రత్యేక అభిశేకములు నిర్వహించి హుండీ లెక్కింపులో పాల్గొన్న దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్, నల్లగొండ కోదాటి భాస్కర్ గారిని వేదపండితులు ఆలయ మర్యాధలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ తోపాటు ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి 5 వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ.

హుజూర్ నగర్ రూరల్,డిసెంబర్ 02,ప్రభాతవార్త.



హుజూర్ నగర్ మండల పరిధిలోని సర్పంచ్, వార్డ్ మెంబర్ల స్థానాలకు నేటి నుండి 5 తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో దేవి రెడ్డి సుమంత్ రెడ్డి తెలిపారు. హుజూర్ నగర్ మండల పరిధిలో 11 గ్రామపంచాయతీలకు నాలుగు కస్టర్లను ఏర్పాటు చేశామన్నారు. అమరవరం కస్టర్ పరిధిలో అమరవరం ,అంజలిపురం, శ్రీనివాసపురం గ్రామాలు ఉన్నట్లు తెలిపారు. లింగగిరి కస్టర్ పరిధిలో లింగగిరి, సీతారామపురం, లక్కవరం ఉన్నాయి. బూరుగడ్డ క్లస్టర్ పరిధిలో బూరుగడ్డ ,కరక్కాయల గూడెం, గోపాలపురం ,మర్రిగూడెం గ్రామాలు ఉన్నాయి. వేపల సింగారం క్లస్టర్ పరిధిలో వేపల సింగారం గ్రామపంచాయతీని ఉంచారు. డిసెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సర్పంచ్,వార్డు మెంబర్ల స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. 6 వ తేదీన నామినేషన్ పత్రాలు పరిశీలిస్తామని,7వ తేదీ అప్పీళ్లకు చేసుకొనే అవకాశం ఉందని ,8 వ తేదీ అప్పీళ్లను పరిష్కారం చేసి ,9 తేదీ నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉందన్నారు. డిసెంబర్ 9వ తేదీన పోటీలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామని పేర్కొన్నారు

## నేడు జరిగే జర్నలిస్టు ధర్నా జయప్రదం చేయండి

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :

నేడు హైదరాబాదులో సమాచా ర శాఖ కార్యాలయం ముందు జరిగే తెలంగాణ జర్నలిస్ట్ అసో సియేషన్ (టీ జే యూ ) ఆధ్వ ర్యం లో జరిగే ధర్నా ను జయ ప్రదం చేయాలని టీజేయు యూ నియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్కే సైదా పిలుపునిచ్చారు. బుధవా రం టి జేయు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు ల హెల్త్ కార్స్, ఇన్సూ రెన్స్, అందరికీ ఉచిత బస్సు, ట్రైన్ పాసులు, ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్య ల విషయంలో యూని యన్ గట్టిగా పోరాడుతుందని తెలిపారు. జర్నలిస్టుల సమస్య ల పై అన్ని యూనియన్లు కలిసి వచ్చి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లాలోని టీజేయు అనుబంధ జర్నలిస్టులు అందరూ బుధవా రం జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

## పవన పుత్రుడికి పంచామృతాభిషేకాలు

నేరేడుచర్ల డిసెంబర్ 2 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం ఆలయంలోని పవన పుత్రుడికి పంచామృతాభిషేకాలు చేశారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఆవు పాలు, ఆవు పెరుగు, తేనె, పంచదార, కొబ్బరి నీళ్లు, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం పవనపుత్రుడిని పూలమాలలతో తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించగా భక్తులు దర్శించుకున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ పూజా కార్యక్రమాల లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, కాంపల్లి నారాయణరెడ్డి, జెట్టి వెంకటేశ్వర్లు, కాంపెల్లి నారాయణరెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి, సఫావత్ రాము తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. డిసెంబర్ 02 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, , పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం

నేటి మధ్యాహ్నం వరకు నామినేషన్లు ఉపసంహరణ గడువు

ఖరారు కానున్న పోటీలో ఉన్న అభ్యర్థులుగుర్తులను కేటాయించనున్న ఎన్నికల అధికారులు

హోర హోరీగా సాగుతున్న ఎన్నికల ప్రచారం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికల మలి విడత నామినేషన్ దశ మంగళవారం సాయంత్రం తో పూర్తయ్యింది. తొలి విడత ఎన్నికల్లో జరగనున్న నామినేషన్ల పరిశీలన, ప్రక్రియల తర్వాత చివరకు పోటీలో నిలిచిన అభ్యర్థుల సంఖ్య ఖరారైంది. ఎన్నికల అధికారులు అధికారికంగా జాబితాను విడుదల చేసారు. హోరాహోరీ ప్రచారంపార్టీల అభ్యర్థులు, స్వతంత్ర ప్రతినిధులు గ్రామాల చుట్టూ పాదయాత్రలు, కోలాహల ర్యాలీలు, ఇంటింటా పర్యటనలు చేస్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రణాళికాబద్ధంగా ప్రచారం సాగిస్తున్నారు. అభివృద్ధి హామీలు, బేసిక్ సౌకర్యాల ప్రస్తావన, స్థానిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా మారింది. పెద్దఎత్తున ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు గ్రామాలను సందడి చేస్తున్నాయి.ఎన్నికల నిర్వాహణలో కట్టుదిట్టమైన చర్యలుఎన్నికల శాఖ ఏవిధమైన నియమావళి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బృందాలను మోహరించింది. సున్నితమైన కేంద్రాల్లో అదనపు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తూ, మద్యం, డబ్బు పంపిణీపై నిఘా పెంచింది.ఓటర్లలో ఉత్సాహంగ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల సందడి నెలకొన్నది. యువత నుండి వృద్ధుల వరకూ పోలింగ్ రోజున అధిక రికార్డు ఓటింగ్ జరుగుతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. అభ్యర్థులు చివరి నిమిషం వరకూ తమ వర్గాలను చైతన్య పరచడంలో తీరిక లేకుండా ప్రచార రంగంలో మునిగిపోయారు.గ్రామీణ ప్రజాస్వామ్య వేడుకకు నాంది పలికిన నామినేషన్ల పర్వం గడువు ముగియడంతో పల్లెపోరులో కొత్త ఉత్సాహం వెల్లివిరిసింది. చివరి రోజున అభ్యర్థులు, ప్రతినిధుల రద్దీతో మండల కేంద్రాలు, తహశీల్దార్ కార్యాలయాలు చిన్న జాతర వాతావరణాన్ని తలపించాయి. పరిశీలన అనంతరం పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారులు ఖరారు చేశారు. ఉపసంహరణ గడువు బుధవారం మధ్యాహ్నం వరకు ఉంది.

### ఖరారైన అభ్యర్థులు..

.నామినేషన్ల గడువు పూర్తవడంతో చివరి జాబితా స్పష్టమైంది. అనేక గ్రామాల్లో సర్పంచ్ స్థానాలకు బహుముఖ పోటీ నెలకొనగా, కొని వార్డుల్లో స్వతంత్రులు కూడా బరిలోకి దిగి ప్రధాన పార్టీల లెక్కలను మార్చేశారు. ముఖ్యంగా:యువ అభ్యర్థుల సంఖ్య గణనీయంగా పెరగడం ఈసారి ప్రత్యేకత.మహిళల రిజర్వేషన్ ఉన్న సీట్లలో స్థానిక ప్రభావశీల కుటుంబాల మహిళలు బరిలోకి దిగడం గమనార్హం.సర్వేలు, వ్యూహాలతో దిగిన పార్టీ అభ్యర్థులకు స్వతంత్రులు గట్టి పోటీ ఇస్తున్నారు.

### ప్రచారంలో జోరు పెంచిన అభ్యర్థులు.

.తొలి విడత నామినేషన్ల గడువు ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ఓర ఓరిగా ప్రచారం నిర్వహించుకుంటున్నారు. కొన్ని గ్రామపంచాయతీలో స్వతంత్ర అభ్యర్థులు గట్టి పోటీని ఇచ్చే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఈ వాతావరణం ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బొమ్మలరామారం, రాజాపేట ,తుర్కపల్లి, ఆలేరు మండలాల పరిధిలో కనిపిస్తుంది.పోటీలో ఉన్న అభ్యర్థులు అందరూ తమదైన శైలిలో ప్రచారానికి దిగుతున్నారు:

### జోరందుకున్న ఇంటింటి ప్రచారం.

.సోషల్ మీడియా ద్వారా యువతను ఆకట్టుకునే డిజిటల్ క్యాంపెయిన్లు,రాత్రివేళ గ్రామ చౌరస్తాల్లో జరిగే సమూహ సమావేశాలు,స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని హామీలతో వాగ్దాన యాత్రలు నిర్వహిస్తున్నారు ప్రధానంగా పోటీలో ఉన్న అభ్యర్థులు ఓరాఓరిగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో అభ్యర్థులు వ్యూహాలు మారుస్తూ ముందుకు సాగుతున్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, రైతు బోర్లకు అనుమతులు, విద్యుత్ సమస్యలు, పెండింగ్ బిల్లులు వంటి వాగ్దానాలు మరోసారి హాట్‌టాపిక్ అయ్యాయి. ఇదిలా ఉంటే కొన్ని గ్రామపంచాయతీల్లో పరిస్థితి భిన్నంగా కనిపించింది. పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రభావశీలుల చర్చలతో ఉభయపక్ష అంగీకారంతో కొన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఇది గ్రామాలల్లో అభివృద్ధికిఆప్యాయతా వాతావరణానికి దోహద పడుతున్నట్లు కనిపిస్తుంది.ఎన్నికల ఖర్చుల తగ్గింపుకు ఏకగ్రీవ ఎన్నిక ప్రతీకగా నిలిచింది.ఏకగ్రీవమైనపంచాయతీల్లో ప్రభుత్వం తరఫున ప్రత్యేక ప్రోత్సాహకాలు, అభివృద్ధి నిధులు వచ్చే అవకాశముండటంతో గ్రామస్థులు కలిసికట్టుగా నిర్ణయించుకున్నట్లు సమాచారం.

బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లున్న గ్రామాల్లో నిజమైన లబ్ధిదారులు బరిలోకి దిగడంలో పల్లెల్లో ఎన్నికల వాతావరణం కోలహాలంగా కనిపిస్తుంది.ఎన్నికల కమిషన్ ఇప్పటికే అధిక పోలీసు బందోబస్తు, నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్టు సమాచారం.ఎదురుచూపుల్లో పల్లె ప్రజాస్వామ్యం,ఎవరు గెలుస్తారు?ఎవరి చేతికి గ్రామాభివృద్ధి కీలక బాధ్యత చేరుతుంది?ఏ వర్గం నాయకత్వం సత్తా చాటుతుంది?అనే ప్రశ్నలతో గ్రామాల నుంచి మండల కేంద్రాలదాకా రాజకీయ చర్చలు ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి.

# నేటి నుంచి మూడో విడత నామినేషన్ లో స్వీకరణ

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త



: సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు చౌటుప్పల్, నారాయణపూర్, అడ్డగూడూర్, మోత్కూర్, గుండాల, మోటకొండూర్ మండలాలకు సంబంధించి 124 గ్రామపంచాయతీలు, 1086 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ ప్రక్రియ కి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నా రు.5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని,నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని,ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియ ను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని.. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

# ఐహెచ్ఆర్ సిఐ జిల్లా అధ్యక్షుడిగా కె చంద్రశేఖర్

భువనగిరి రూరల్‌లో డిసెంబర్ 2 ప్రభాతవార్త:

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా భువనగిరి జిల్లా శాఖ అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన కుకటపు చంద్రశేఖర్ గుప్తాను, జనరల్ సెక్రటరీగా బిజ్జాల శ్రీనివాసును నియమిస్తూ జాతీయ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ మంగళవారం నియామక పత్రము అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్ సామ శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ ఉత్తమ్ తదితరులు కుమార్, కటకం శ్రీనివాస్, కల్వ వీరేందర్ , సరాఫ్ రజనీష్ , సరాఫ్ తులసి గుప్తా, వాడకట్టు శ్రీకాంత్ గుప్తా,అయిత భాస్కర్ ,సామ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మంత్రులు స్పృహలో లేరు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.

సూర్యాపేట, డిసెంబర్02, ప్రభాతవార్త:

కాంగ్రెస్ మంత్రులు స్పృహలో లేరు. అని మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి. అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల ను,ఖండించడంతోపాటు. ఆ వ్యాఖ్యలపై పది రోజుల తర్వాత స్పందించిన కాంగ్రెస్ పార్టీ మంత్రుల తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు.కొందరు వాటర్ లో నీళ్ల కలుపుకొని స్పృహ కోల్పోతున్నారు.మరికొందరు కమిషన్లు పంచుకునే పనిలో బిజీగా ఉంటున్నారు.ఒక ప్రాంతం మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడితే వాటిని వెంటనేఉపసంహరించుకోవాలి. అని డిమాండ్ చేశారు.ఉద్యమ సమయంలో మేమెప్పుడూ ప్రాంతాలను దూషించలేదు. అనిఅన్నదమ్ములుగా విడిపోయి వేరువేరుగా కలిసి బతుకుదామని కేసీఆర్ అనాడే చెప్పారు.కెసిఆర్ నీడలో హైదరాబాద్ లో ప్రశాంతంగా ఉన్నామని అక్కడి ప్రజలే చెప్పారు,ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ తన వ్యాఖ్యలను



ఉపసంహరించుకుంటే మంచిది,అంతే కానీ సినిమాలు ఆపుతామని ఇక్కడి మంత్రి కామెడీగామాట్లాడుతున్నారు.వాస్తవానికి అభిమానం.. వేరు రాజకీయం వేరు,తమ అభిమాన హీరోగా ఎవరి సినిమాలైనా ఆదరిస్తారు,పది రోజుల తర్వాత స్పందించిన తీరు ఇద్దరిలో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినట్టుంది,కండ్ల ముందు కృష్ణ నీళ్ల తీసుకెళ్తుంటే అప్పుడూ అలసత్వమే.వాటర్ నీళ్లు, కమిషన్ల పై పెట్టిన దృష్టి అభివృద్ధి పై పెడితే మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో , గోపగానిక నారాయణ , జీడి బిక్షం, గుర్రపు సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి భాజపాతోని సాధ్యం

## బిజెపిలో చేరిన మండల నాయకులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్

పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్పంచ్ అభ్యర్థి జాల మంజుల సైదులు, ఏనుగుల దోరి సర్పంచ్ అభ్యర్థి బండారు రాధికా రవిందర ల ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు మంగళవారం హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యలయంలో రాష్ట్ర అధ్యక్షుడు యన్ రామచందర్ రావ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెందిదని అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ అధికారంలోకి వచ్చి ప్రజలను దారుణంగా మోసం చేసిందని అన్నారు.నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ప్రతి నెల ఐదు కేజిల సన్న బియ్యం ఇస్తుందని, గ్రామాలలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో వ్యక్తిగత మరుగుదొడ్లు, సిసి రోడ్లు, రైతు వేదికలు నిర్మిస్తుంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేద ప్రజలకు గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. రైతులకు ఏటా 6000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం నిధులచే ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 15 వ 16 వ ఆర్థిక సంఘ నిధులు సుమారు 3000 కోట్ల రూపాయలు మురిగిపోయాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, నార్కట్పల్లి మండల పార్టీ అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, ప్రధాన కార్యదర్శి బిల్లకంటీ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు నోముల నాగరాజు, సీనియర్ సిటిజన్ పాల్వాయి భాస్కరరావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364